

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 02 అక్టోబర్ 2025

పేజీలు 16


# అనంతలో హెయిర్ ప్లాంటేషన్!!

## ఆసుపత్రి మాయాజాలం!!

### కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక పోయింది!!!

### ఉన్నమతిపాయ!! చంద్రమతి!!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంత లో.. హెయిర్ ప్లాంటేషన్, ఆసుపత్రి మాయాజాలం. తన దగ్గర డబ్బులు లేవని చెప్పినప్పటికీ ఈఎంఐ, లో కన్వర్ట్ చేసి డబ్బులు లాక్కున్న ఆసుపత్రి సిబ్బంది.ఒక్కరోజు ట్రీట్మెంట్ కోసం రూ.58,000 ఈఎంఐ బిల్లు వేశారని బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు, పోలీసులు విచారణ.అనంతపురం నగరానికి చెందిన ఎంబీఏ విద్యార్థి నగరంలోని కృష్ణ టాకీస్ కాంప్లెక్స్లో ఉన్న ఆసుపత్రి లో, హెయిర్ ట్రాన్స్ప్లుటేషన్ కోసం వెళ్ళాడు. ఇంస్టాగ్రామ్‌లో రీల్స్ చూసి, అక్కడికి వెళ్లానని అక్కడికి వెళ్లిన తర్వాత కచ్చితంగా వెంట్రుకలు వస్తాయని వారు భరోసా ఇచ్చారని అయితే,, డబ్బులు లేవని చెబితే ఈఎంఐ లోన్ ఇప్పించారని రూ.58000 తీసుకొని తర్వాత వెంట్రుకలు వస్తాయో, రావో, గ్యారంటీ లేదని అది మీ ప్రోటీన్స్ బట్టి ఉంటాయని చావు కబురు చల్లగా చెప్పారు. దీంతో బాధితుడు, తనకు వెంట్రుకలు కచ్చితంగా వస్తాయని చెబితే ట్రీట్మెంట్‌కు, ఒప్పుకున్నానని ఇప్పుడు గ్యారంటీ లేదని చెప్పడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని ఒక రోజు

మిగతా 2లో

# సరిపోతుందా శనివారం...

- నగర వ్యాప్తంగా యదేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం..
- ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రకటనలు..
- తద్విరుద్ధంగా నగరపాలక సంస్థ అధికారుల పనితీరు...
- మాక్సిమం ప్రయత్నిస్తాం.. కమిషనర్ తప్పించుకునే సమాధానం

04

సర్క్యులర్ ఎకానమీ సమావేశపు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు అనంతలో అమలయ్యేనా..?







## తహసిల్దార్ కార్యాలయంలో దసరా వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది పాల్గొని దసరా పండగ సందర్భంగా బుధవారం ఆయుధ పూజ నిర్వహించారు. కార్యాలయంలోని కంప్యూటర్లకు, సర్వేకి ఉపయోగించే పరికరాలకు పూజలు నిర్వహించి, కార్యాలయానికి పూలమాలతో అలంకరించి, మామిడి ఆకులతో, అరటి మొక్కలు తో తోరణాలు కట్టి ఘనంగా ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, మధుసూదన్ రావు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన

### ఎంపీడీవో కుల్లాయి స్వామి



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో కుల్లాయి స్వామి గారు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశమును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే ఆర్థిక సంవత్సరం 2026-27 లో కొత్త పనులు చేపట్టుటకు పనుల గుర్తింపు మరియు లేబర్ బడ్జెట్ తయారు చేయుటకు గానూ అక్టోబర్-03 నుండి అన్ని గ్రామ పంచాయతీలోనూ షెడ్యూల్ వారీగా గ్రామసభలు నిర్వహించాలని, అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీ నందు రెండు వందల మందికి పైగా వేతనదారుల సంఖ్య పెంచాలని లేనియెడల సదరు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, పూడికతీత పనులకు, ఫారం పాండ్ పనులకు అధిక ప్రాధన్యతను ఇవ్వాలని, హౌసింగ్ 90రోజుల పనిదినాలు, ముద్దలాపురం గ్రామపంచాయతీ నందు మ్యాజిక్ డ్రైన్ పనిని పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య , ఈసీ రాజేష్ కుమార్ , సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేస్తాం..

### ఇంటింటా పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ నేతలు



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేస్తామని ఒకటవ తేదీనే 95 శాతం పింఛన్లను ఇంటి వద్దకే నేరుగా వెళ్లి అధికారుల ద్వారా పింఛన్లు అందజేస్తున్నామని రూరల్ మండల టిడిపి నేతలు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో పింఛన్లను కోలాహలంగా పంపిణీ చేశారు. మండల పరిధిలోని తుమ్మల పంచాయతీలోని మల్లెనిపల్లి గ్రామంలో చంద్ర స్థానిక టీడీపీ నేతలు తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే 5కీలక హామీలు నెరవేర్చాం అని అన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు ఏర్పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాం, తల్లికి వందనం ప్రతి విద్యార్థికి అందించామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయి అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అందుకు ముఖ్య కారకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వని. చంద్ర. రాము. బలరాం కాటమయ్య తదితరలు పాల్గొన్నారు.

## పెళ్ళికి తప్పక రండి... ఆహ్వానించిన ఎమ్మెల్యే వెంకటేశ



కుందుర్పి, మేజర్ న్యూస్ : తమ మేనకోడలు పెళ్ళికి తప్పకుండా అందరూ రావాలంటూ పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ ఆపిలేపల్లి గ్రామంలో పలువురు ముఖ్యలను ఆహ్వానించారు. మేనకోడలు పెళ్లివివాహ ఆహ్వానపత్రాలు తీసుకుని బుధవారం అపిలేపల్లికి వచ్చిన ఎమ్మెల్యే వెంకటేశ్, టిడిపి మాజీ మండల కన్వీనర్ కర్తనపర్తి రామాంజనేయులు, గ్రామపెద్దలు జయచంద్ర, భీమప్ప, వెంకటచలపతి, ఆల్తాఫ్, జగదీష్, ఉప సర్పంచ్ రవి, డీలర్ విరుపాక్షి, మారుతి తదితరులను పెళ్లికి తప్పకుండా రావాలంటు ఆహ్వానించారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని

# నెరవేర్చి తీరుతాం

### రాచానుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణిలో హిందూపురము ఎంపీ బీకె పార్థసారథి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని హిందూపురము ఎంపీ బీకె పార్థసారథి పేర్కొన్నారు. అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి గ్రామపంచాయతీలో బుధవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమానికి ఎంపి బికె పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండల అధికారులు, టిడిపి నాయకులతో కలసి పలువురు వృద్దులు,దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇళ్లకు పింఛన్ల సొమ్మును అందచేశారు. అనంతరం ఎంపీ బికె పార్థసారథి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్దులకు రూ. 4వేలు, దివ్యాంగులకు రూ. 6వేలు, దీర్ఘకాలిక వ్యాధులు, డయాలసీస్ రోగులకు రూ. 15వేలు చొప్పున అర్హతన కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటికి వద్దకే వెళ్లి సచివాలయ ఉద్యోగులు ఉదయం 7 గంటలకే అందచేయడం జరుగుతుందన్నారు. సూపర్ సీక్స్ హామీ అమలుతో అనంతపురములో నిర్వహించిన బహిరంగ సభ పెద్ద ఎత్తున విజయవంతమైందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం, జాతీయ ప్రాజెక్టు రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరంకు నిధులు కేటాయించి శరవేగంగా పనులకు పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్లుతుందన్నారు. కరువు, వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లో



రూ. 2700 కోట్లు వెచ్చించి హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తి చేసి మల్యాల నుండి కుప్పం ప్రాంతం వరకు నీరు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్న ఉమ్మడి జిల్లాలో మడకశిర ప్రాంతం వరకు హంద్రీనీవా జలాలు చేరాయని, దీని వల్ల ప్రాంతంలో భూగర్బ జలాలు పెరిగి పండ్లతోటల పెంపకం పెరిగి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. గతంలో టిడిపి హాయంలోనే పెనుకొండలో కియా పరిశ్రమ తీసుకువచ్చారని, డిఫెన్స్ అకాడమీ, సోలార్ ప్రాజెక్టు, లేపాక్షి నాలెడ్జ్ సీటి, ఐటి హాబ్‌లు ఏర్పాటు అయ్యాయని, దీని వల్ల జిల్లాలోనే యువతకు ఉపాధి అవకాశాలు లభించి ఆర్థిక అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ పార్థసారథి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. దివాకర్, డిప్యూటి ఎంపీడీవో వెంకటనాయుడు, మాజీ జెడ్పిటిసి ఎం. వేణుగోపాల్, రాచానుపల్లి సింగల్‌విండో అధ్యక్షులు పాముూరాయి రఘు, ఎంపిటిసి కృష్ణారెడ్డి, స్టోర్ డీలర్ ఆదినారాయణ, టిడిపి నాయులు మంజునాథ్, గోపాల్,వన్నూరప్ప, రమేష్, మంజునాథ్, ఈశ్వర్‌రెడ్డి, నాగరాజు యాదవ్,సర్దానప్ప, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫి, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## జనఔషదీ కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోండి

### జనరిక్ ఔషదీ షాపు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రజలకు చౌకగా జనరిక్ మెడిసిన్ అందజేయాలనే తలంపుతో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రారం భిస్తున్న జన ఔషదీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివా సులు సూచించారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో బుధవారం ఆయన ప్రధానమంత్రి జన ఔషధీ జనరిక్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో అధిక ధరలతో ఔషధ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. ఏదైనా చిన్న వ్యాధి వచ్చినా ఔషధాల కోసం వందలు, వేలు ఖర్చు పెట్టుకోవాల్సిన ఆగత్యం ఏర్పడుతోం దన్నారు. దీంతో పేదలు, నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అయితే పీఎం జనరిక్ షాపులో ఔషధాలు నగం ధరకన్నా తక్కువ ధరకు లభిస్తాయని తెలిపారు. ఈ జనరిక్ ఔషదీ షాపుల ఏర్పాటు వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఊరట లభిస్తుందన్నారు. కావున పీఎం జనరిక్ షాపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు పసుపులేటి నాగరాజు, సంపత్ కుమారి, ఆసుపత్రి సూపరింటిండెంట్ మెర్సీ జ్ఞానసుధ, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు పై సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అవగాహన

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీరాము నాయక్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని వ్యవసాయ మండల కేంద్రంలో జీఎస్టీ తగ్గింపు, జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీరాము నాయక్, సహాయ సజ్జాలకులు లక్ష్మీ నాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా నిర్వహించారు. శ్రీరాము నాయక్, లక్ష్మానాయక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో జిఎస్టి తగ్గింపు వల్ల కలిగే లాభాలను వివరించడం జరిగిందని తెలిపారు. అలాగే ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, 12 రకాల బయోపిక్టిసైడ్స్, పాల కాన్లు, డ్రిప్ ఇరిగేషన్, ఆక్వా పరికరాలపై గతంలో ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతము తగ్గించినట్లు వారు తెలిపారు. రోడ్లు ట్రాక్టర్ టైర్లు విడిభాగాలపై గతంలో ఉన్న 18 శాతం జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించినట్లు తెలిపారు. కావున రైతు సోదరులకు ఆర్థిక భారం పడకుండా మేలు జరుగుతుందని తెలియజేశారు. అనంతరం రైతు సోదరుల తో కలిసి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. పంటను నమోదు చేసుకోవలసిన రైతులు ఈనెల 15వ తేదీ లోపల తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 15వ తారీకు లోపల పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, యంత్ర పరికర డీలర్లు పాల్గొన్నారు.

## అనంతలో హెయిర్ ప్లాంటేషన్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ట్రీట్మెంట్ కు అయిన ఖర్చు తీసుకొని మిగతా డబ్బులు ఇవ్వాలని వారిని, బ్రతిమాలుకున్నాడు, ఆసుపత్రి సిబ్బంది ఇతనిపై , కఠినంగా వ్యవహరించారు. ట్రీట్మెంట్ తీసుకోవాలని,, వస్తే వెంట్రుకలు వస్తాయి లేకపోతే లేదు, ఈఎంఐ మాత్రం కచ్చితంగా కట్టుకోవాలని మాకు సంబంధం లేదని తెగేసి చెప్పారు. దీంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు తనకు జరిగిన అన్యాయాన్ని స్థానికంగా ఉన్న వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికి చాలాసార్లు ఇలాంటి బాధితులు వచ్చారని కన్నీటి పర్యంతమయ్యాడు. తనకు తెలియక రీల్స్, చూసి మోసపోయానని తనకు డబ్బులు ఇప్పించాలని విద్యార్థి, ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా జరిగిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం : ఆర్డీవో మహేష్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ను సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సాయి నగర్, నివాసితులు చారుగుండ్ల అహెూబులప్ప, తండ్రి లేట్ శ్రీ ఓబులెసు, వయసు సుమారు 62 సంవత్సరాలు, ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు అని, ఆయన కుమార్తెల వృద్ధి, విద్య మరియు వివాహాల కోసం పూర్తి బాధ్యత వహించాడని, వృద్ధుడైన తనకు తన కుమార్తెలు ఏ విధమైన సహాయం లేదా సేవలు అందించకపోవడంతో ప్రస్తుతం పిటిషనర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి నెలనెలా అందుతున్న రూ. 4,000లు వృద్ధాప్య పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. పిటిషనర్ తన కుమార్తెలు తన నిర్వాహణ , సంక్షేమ బాధ్యతను నిర్లక్ష్యం చేసారని కావున వృద్ధుల సంక్షేమ, పరిరక్షణ చట్టం ప్రకారం తనకు న్యాయం చేయాలని మాకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అనంతరం వారు పిటిషనర్ ఆర్థిక , వైద్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఇద్దరు కుమార్తెల నుండి నెలకు మొత్తం రూ. 10,000లు (ప్రతి కుమార్తె నుంచి రూ. 5,000లు) తన జీవనోపాధి, వైద్య ఖర్చుల కోసం చెల్లించాలని వారు తీర్పునిస్థూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలో గల వయో వృద్ధులు ఎవరైనా తమ సమస్యల గురించి తమను సంప్రదిస్తే విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. అలాగే వయో వృద్ధులైన తల్లి తండ్రుల పట్ల వారి సంతానం బాధ్యతగా వ్యవహరించి ఈ వయసులో వారిని జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. తదుపరి ఆవృద్ధులు ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో కతిజు న్ కుప్రా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# జీఎస్టీ తగ్గింపుతో అత్యధిక ప్రయోజనం వ్యవసాయ రంగానికే!

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఏడీసీసీ, డీసీఎంస్ చైర్మన్‌లు**

**జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నగరంలో ట్రాక్టర్లలతో రైతాన్నల భారీ ర్యాలీ**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జీఎస్టీ తగ్గింపుతో రైతులకు అందు బాటు ధరలో వ్యవసాయ యంత్రాలు, పనిమూట్లు లభిస్తాయని, దీని వల్ల రైతులకు ఎంతో ప్రయోజనమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. దేశ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు పై అనంతపురం వ్యవసా య శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రైతాన్నలు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ... సప్తగిరి వరకు వరకు సాగింది. ఈ ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్‌లు స్వయంగా ట్రాక్టర్ నడిపి అందర్నీ ఆకర్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల అత్యధికంగా



ప్రయోజనాలు పొందుతున్నది వ్యవసాయ రంగం అన్నారు. ఈ ఐదారు రోజుల్లోనే వందల సంఖ్యలో ట్రాక్టర్లు కొనుగోలు చేశారన్నారు. గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో రైతులు వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు వంటివి కొనుగోలు చేస్తున్నారన్నారు. గతంలో డ్రిప్పుపై 18 శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించారన్నారు. అందులో 2.5శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ ఏడాదిలోనే లక్ష ఎకరాలకు పైగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతపురం జిల్లాని అంతా కరవు ప్రాంతం అనే వారని.. కానీ ఇప్పుడు హార్టికల్చర్ హబ్ గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా గాలికి వదిలేస్తే.. కేవలం వందరోజుల్లో కాల్వ సామర్థ్యాన్ని 1800 నుంచి 3800 క్యూసెక్కులు పెంచారన్నారు. రూ. 3500 కోట్లు ఖర్చు చేసి.. 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి కూడా నీరు తీసుకెళ్లారన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతులే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతోందని.. ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ప్రధాని మోడీకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఇన్‌చార్జ్ జెడిఏ పద్మలత, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి, డ్వామా పీడి సలీమ్, ఏడీఏ అల్తాఫ్ ఆలీఖాన్‌తో పాటు వివిధ మండలాల ఏవోలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో నాయి బ్రాహ్మణుడు ఉరేసుకుని ఆత్మహత్య



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అప్పుల బాధతో ఓ నాయి బ్రాహ్మణుడు ఉరేసుకుని మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఏ ఎస్ఐ రాజు వివరాలు మేరకు రాయదుర్గం పట్టణానికి చెందిన మంగలి వెంకటేశులు (60) తండ్రి తిప్పేస్వామి అను ఈయనకు ఐదు మంది ఆడపిల్లలు, ఒక కొడుకు సంతానం ఉన్నారు. ఐదు మంది కుమార్తెల పెళ్లిళ్లు చేసి అప్పులు బాధతో వారం రోజుల క్రితం హీరేహాళ్ కు గ్రామానికి చెందిన తను చిన్న కూతురు రేణుక ఇంటికి వచ్చిన వెంకటేశులు ఉండి మంగళవారం రాత్రి భోజనం చేసిన తర్వాత ఆరుబయట పడుకుంటానని చెప్పి ఇంటి పక్కలో ఉన్న పశువుల కాడకు కట్టెకు ఉరేసుకుని మృతి చెందినట్లు ఏ ఎస్ఐ రాజు పేర్కొన్నారు.. ఇంట్లో పెద్దమనిషి పోవడంతో కుటుంబ సభ్యుల్లో విషాదఛా యల్లు అలుముకున్నాయి ... కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ధనంజయుడు పేర్కొన్నారు..

# జీఎస్టీ తగ్గింపు ధరలతో ప్రజలకు ఊరట

**మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాష**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో పేద మధ్యతరగతి ప్రజలకు ఊరట లభించిందని రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కనేకల్ బస్టాండ్ ఆవరణంలో రైతులకు వ్యవసాయ యాంత్రికరణలో ప్రస్తుతం అమలవుతున్న జీఎస్టీ మీద స్థానిక మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు ఆధ్వర్యంలో మండల తహాసిల్దార్ మరియు ఎంపీడీవో సమక్షంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాష మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా రైతులకు జరుగుతున్న లబ్ధి గురించి అందులో రైతులకు జీఎస్టీ ద్వారా వ్యవసాయ పరికరాల మీద 18 శాతం నుండి 5 శాతం వరకు తగ్గించారన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు టీవీ ఫ్రిజ్లు తదితర వస్తువులపై భారీగా తగ్గింపు తర్వాత ప్రజలు కొనుగోలుకు ఇవ్వబడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాషా, మేజర్ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పంచాయతీరాజ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బూదిగుమ్మలో శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు

**దసరా పండుగ సందర్భంగా రథోత్సవం**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న బుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి అమ్మవారకి బుధవారం తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవిత మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి శ్రీ మహిషాసుర మర్దిని రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు జరిపి, భక్తులకు అమ్మవారినీ దర్శించుకునే అవకాశం కల్పించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బుధవారం పూజా కార్యక్రమాలు చేయించిన కుమ్మతి ఎదురెండ్ల గోత్రం అనసూయమ్మ కుమారుడు త్రిలోక్ రెడ్డి భార్య మమత (జెడ్పిటిసి) వారి కుటుంబ సభ్యులు రామసాగరం. గురువారం దసరా పండుగ సందర్భంగా బూదిగుమ్మ పద్మావతి దేవాలయం నందు రథం (తేరు) లాగడం మధ్యాహ్నం 3గంటలకు ఉంటుందని కావున భక్తతులందరూ పాల్గొని పద్మావతి వెంకటరమణ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి రథం లాగే కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు పురోహితులు తెలిపారు.



# వైయస్ఆర్ సీపీ డిజిటల్ బుక్ పోస్టర్లు ఆవిష్కరణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిఎన్ దీపికమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను, బాధలను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరచవచ్చు అన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కూటమి ప్రభుత్వం లో ఎదుర్కొంటున్న సమస్యలను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరిస్తే జగనన్న అధికారంలోకి రాగానే న్యాయపరంగా వైసీపీ కుటుంబ సభ్యుల సమస్యలను ఎదుర్కొనే విధంగా జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవటానికి ఈ డిజిటల్ బుక్ దోహదపడుతుందని అన్నారు. ఇది జగనన్న మనకు ఇచ్చిన ఒక రక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, రాష్ట్ర కార్యదర్శి చౌలూరు మధుమతి రెడ్డి, సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లాల అనుభంద విభాగలా నాయకులు, మండల కమిటీ సభ్యులు, వివిధ శాఖల మాజీ చైర్మన్ లు, మాజీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, మాజీ సచివాలయ కన్వీనర్లు, మాజీ గృహ సారథులు, విద్యార్థి యూత్ విభాగం నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం నాయకులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండలంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపి ణీలో భాగంగా బెలుగుప్ప మండ లం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్ర మంలో భాగంగా బెలుగుప్ప గ్రామంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున అధికారులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,679 పెన్షన్లకు గాను 5299 పంపిణీ చేయడం జరిగిందని 93.31 శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.

# స్మశానానికి దారి ఏర్పాటుకోసం పనులు ప్రారంభించిన టిడిపి నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి గ్రామంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో స్మశానానికి దారి ఏర్పాటు చేసే కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. వెంకటాద్రిపల్లి గ్రామంలో స్మశాన వాటికాకు పోవు దారిలో ముళ్ళ కంపులు పెరిగి పోవడానికి ఇబ్బందిగా ఉండడంతో సొంత నిధులతో టిడిపి నాయకులు సునీల్, పెద్ద ఎర్రిస్వామి, జయరాములు, నరసింహులు, జయసింహ, రమేష్, రాము ఆధ్వర్యంలో జెసిపి సహాయంతో ముళ్ళు కంపులు తొలగించే పనులు బుధవారం ప్రారంభించారు. ఈ ముళ్ల కంపలు తొలగించే పనులు రెండు మూడురోజులు పడుతుందని తెలిపారు.

# వైసిపి కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ కార్యక్రమం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : దసరా పండుగను పురస్కరించుకొని పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయుధ పూజా కార్యక్రమంను వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ ఈ దసరా పండుగ వేళ ఆ దుర్గమ్మ తల్లి చల్లని ఆశీస్సులు మన హిందూపురం నియోజకవర్గ ప్రజల పై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో తగ్గుపర్తమ్మ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గు పర్తి గ్రామంలో వెలిసిన తగ్గుపర్తమ్మ శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తగ్గుపర్తమ్మ అమ్మవారకి బుధవారం తెల్లవారుజాము నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని అందంగా అలం కరించి శ్రీ మహిషాసుర మర్దిని రూపంలో కొలువు తీర్చారు. అనంతరం సాయంత్రం అమ్మవారి దేవాల యం ఆవరణంలోమహిళా భక్తులు అమ్మ వారి కీర్తనలు, శ్లోకాలు చదివి విని పించారు, పూజా కార్యక్రమాలకు వచ్చిన భక్తులు, అమ్మవారని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా ఆయుధ పూజ

**- పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు ప్రత్యేక పూజలు - జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ఆశీర్వదించాలని దుర్గామాతను ప్రార్థించిన జిల్లా ఎస్పీ**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో దసరా పర్వదినం పురస్కరించుకుని పోలీసులు వినియోగించే ఆయుధాలకు మరియు వాహనాలకు బుధవారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్. ఈ పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పోలీసు ఆయుధగారం ఆవరణలో దుర్గామాత చిత్రపటాన్ని , అన్ని రకాల తుపాకులను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కర్పూర హారతి ఇచ్చి జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ఆశీర్వదించాలని దుర్గామాత చిత్ర పటాన్ని ప్రార్థించారు. అనంతరం మోటారు ట్రాన్సుపోర్టు విభాగానికెళ్లి పోలీసులు నిత్యం వినియోగించే ద్విచక్ర వాహనాలు, కార్లతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు మరియు అల్లరి మూకలను చెదరగొట్టేందుకు ఉపయోగించే వాటర్ కేనన్ ... మందు పాతరలు నిర్వీరం చేసే వజ్ర వాహనాలకు ఎస్పీ పూజలు చేశారు. అనంతరం పొడగించిన సబ్సిడరీ క్యాంటీన్ భవనాన్ని ప్రారంభించి ఆయుధ పూజ చేశారు. ఆతర్వాత డిపిఓ ముందు ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఫిరంగి వద్ద మరియు పోలీస్ పెట్రోల్ బంకులలో నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## అతిపెద్ద వ్యవస్థగా అవతరించిన పవర్ గ్రిడ్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సవాళ్లు ఉన్నా.. అతిపెద్ద వ్యవస్థగా పవర్ గ్రిడ్ అవతరించిందని ఇంధన రంగ విశ్లేషకులు ఆలం అన్నారు. 2024 నేషనల్ ఎలక్ట్రిసిటీ ప్లాన్ (ట్రాన్స్ మిషన్) కింద, భారతదేశం తన ట్రాన్స్ మిషన్ నెట్వర్క్ 6.48 లక్షల సర్క్యూట్ కిలోమీటర్లకు విస్తరించాలని భావిస్తోంది. అంతేకాకుండా సామర్థ్యాన్ని 23.45 లక్షల ఎం వి ఏ కి పెంచడం, 2032 నాటికి హై వోల్టేజ్ డైరెక్ట్ కరెంట్ సామర్థ్యాన్ని 66,750 ఎం డబ్ల్యూ కి పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని ఇంధన రంగ విశ్లేషకుడు సద్దాఫ్ ఆలం పేర్కొన్నారు.ట్రాన్స్ మిషన్ లైన్లు అనేవి కేవలం పట్టణానికే పరిమితమైన అవసరాలు మాత్రమే కాదు. అవి గ్రామీణాభివృద్ధికి వెన్నెముక. సౌభాగ్య పథకం కింద, బలమైన ట్రాన్స్ మిషన్ మౌలిక సదుపాయాల కారణంగా లక్షలాది గృహాలకు విద్యుదీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్లోని గ్రామాలకు నమ్మకమైన సరఫరా లభించింది, పాఠశాలల్లో స్మార్ట్ తరగతి గదులు, ఆరోగ్య కేంద్రాల్లో ఆధునిక పరికరాలు పొలాల్లో నీటిపారుదల పంపులు అందుబాటులోకి వచ్చాయి. విద్యుత్ అనేది.. గ్రామీణ ఆంధ్రప్రదేశ్ జీవితాల్నే మార్చేసిందన్నారు.

## క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్పు కాలవ శ్రీనివాసులు జన్మదిన వేడుకలు



గుమ్మగట్ట ,మేజర్ న్యూస్ : బుధవారం గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామంలో అనంతరం క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న కుటుంబ సభ్యులతో కలిసి మన ప్రియతమ నేత ప్రభుత్వ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు జన్మదినం వేడుకలు నిర్వహించారు. మండల నాయకులు గ్రామ నాయకులు ప్రజలు అభిమానులు మధ్యన కేక్ కట్ చేసి ఘనంగా సాల్వాలతో సత్కరించి ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జయరాములు, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంఛార్జి కాలవ సన్నన్న,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు, బిటిపి చైర్మన్ కాలువ రాజు,వీరపురం సర్పంచ్ నాగరాజు,బెలోడు సంజీవ శ్రీరాములు, ముత్తయ్య, ఎస్సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నకృష్ణ బెస్త మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి అంజి, బెస్త సురేష్,పై దొడ్డి రాజు,బిటిపి కుమర్ స్వామి, రాజు,సత్యనారాయణ, కెపి కుంట రాముడు, కలుగోడు గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సరిపోతుందా శనివారం

ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రకటనలు..

పర్యావరణానికి పెనుముప్పుగా మారిన సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. వాటిని పగడ్బందీగా అమలు చేయాల్సిన స్థానిక సంస్థల అధికారులు లైట్ తీసుకోవడంతో క్షేత్రస్థాయిలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిర్మూలన లక్ష్యం నీరుగారిపోతుంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సర్కులర్ ఎకానమీ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ల తోపాటు మున్సిపాలిటీలో నగర పంచాయతీలలో కూడా అక్టోబర్ 2వ తేదీ నుంచి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిర్మూలన చేసి తీరాలని ఆదేశించిన విషయం విధితమే. ఆయన ఆదేశాల మేరకు 120 మైక్రాన్లు, లేదా ఆపై మందం గల ప్లాస్టిక్ సంచులను మాత్రమే వినియోగించాలి. నిబంధనలు ఉల్లంగించిన వారికి భారీ జరిమానా విధించాల్సి ఉంటుంది.

**నగర వ్యాప్తంగా యదేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం..**

**తద్విరుద్ధంగా నగరపాలక సంస్థ అధికారుల పనితీరు...**

**మాక్సిమం ప్రయత్నిస్తాం.. కమిషనర్ తప్పించుకునే సమాధానం**

**సర్కులర్ ఎకానమీ సమావేశపు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు అనంతలో అమలయ్యేనా..?**

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్

### ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రకటనలు.. తద్విరుద్ధంగా నగరపాలకు సంస్థ అధికారుల పనితీరు..



ప్లాస్టిక్ రహిత నగరంగా అనంతను మారుస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ఎంతో చిత్తశుద్ధితో ప్రకటనలు చేస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో నగరపాలక సంస్థ అధికారుల పనితీరు తద్విరుద్దంగా ఉండడం గమనార్హం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే తప్ప అధికారుల్లో చలనం వచ్చేలా కనిపించడం లేదు. గత రెండు నెలల క్రితం ప్లాస్టిక్ నిర్మూలన పట్ల స్థానిక వ్యాపారులలో కొంచెం భయం కనిపించినప్పటికీ.. ఆ తర్వాత యదేచ్ఛగా వినియోగం జరగడం చూస్తుంటే ఆమ్యామ్యాలు ఎవరికి ముట్టాయన్న అనుమానం రాకమానదు.

### సరిపోతుందా శనివారం..

పర్యావరణ పరిరక్షణకు పెనుముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ నిర్మూలన అంత ఆషామాషీ విషయం కాదు. ఎంతో చిత్తశుద్ధి నిబద్ధత పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు. అయితే.. ప్రభుత్వాలు తప్పనిసరి చేసిన మూడో శనివారం మినహా అనంతపురం కార్పొరేషన్ పరిధిలో పెద్దగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దాఖలాలు అంతంత మాత్రమే. అందుకే ప్లాస్టిక్ నిర్మూలన పట్ల చిత్తశుద్ధి కలిగిన పర్యావరణ ప్రేమికులు సరిపోతుందా శనివారం అంటూ నగరపాలక సంస్థ అధికారుల తీరును తూర్పార పడుతున్నారు.

### మాక్సిమం ప్రయత్నిస్తాం.. కమిషనర్ తప్పించుకునే సమాధానం..



కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిర్మూలన పట్ల ఎంతో సీరియస్ గా ఉన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి అనంతపురం అర్బన్ నియోజకవర్గం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటప్రసాద్ కూడా ప్లాస్టిక్ నిర్మూలన పట్ల చిత్తశుద్ధి కనబరుస్తున్నారు. అయితే.. నగరపాలక సిబ్బందిని క్షేత్రస్థాయిలో పర్యటింపజేసి ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిర్మూలన పట్ల చైతన్యం కల్పించడంతోపాటు నిబంధనలు అతిక్రమించి, విక్రయాలు, వినియోగం చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి మాత్రం మాక్సిమం ట్రై చేస్తాం అంటూ తప్పించుకునే సమాధానం ఇవ్వడం కోసమెరుపు.

## చిగిచెర్ల సంఘం భూముల పంపిణీలో అక్రమాలపై విచారణ

**- కలెక్టర్ కు ఎండార్స్ చేసిన మంత్రి అనగానీ సత్య ప్రసాద్**

**- వైద్యం ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవ పట్ల చిగిచెర్ల వాసులు హర్షం**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ : ధర్మవరం మండలంలోని చిగిచెర్ల గ్రామంలో సంఘ భూముల కేటాయింపులో జరిగిన అక్రమాలపై దర్యాప్తు కు ఆదేశిస్తూ రాష్ట్ర మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ వినతికి స్పందించిన రెవెన్యూ మంత్రి అనగానీ సత్యప్రసాద్ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు ఎండార్స్ కాపీని పంపారు.రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖ మంత్రివర్యుల సత్య కుమార్ యాదవ్ కి సంఘం భూముల అవినీతి అక్రమాలపై స్థానిక చిగిచెర్ల గ్రామస్తులు ఇటీవల ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. గత వైసిపి ప్రభుత్వం అయామ్ లో కొందరికి మాత్రమే అడ్డగోలుగా ఇచ్చేసారని దీంతో ఏమైనా లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఈ అంశంపై పరిశీలన చేసి సమగ్ర దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ కి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు చిగిచెర్ల గ్రామస్తుల ఫిర్యాదును కూడా మంత్రి అనగానికి అందజేశారు. దీంతో రెవిన్యూ శాఖ మంత్రి అనగానీ సత్య ప్రసాద్ సదరు అంశంపై స్పందించి పరిశీలన దర్యాప్తు నిమిత్తం శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కలెక్టరుకు ఎండార్స్ చేశారు. దీంతో భూముల కంపెనీలో జరిగిన అక్రమాలు పై నిగ్గు తేలే అవకాశాలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.

# నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి

## పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

**పలు రికార్డులు పరిశీలన... నమోదైన కేసులపై ఆరా**

**మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**సిబ్బంది టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలి**



**హిందూపురం, మేజర్ న్యూస్ :** వార్షిక తనిఖీల్లో భాగంగా హిందూ పురం సబ్ డివిజన్ పరిధిలోని వన్ టౌన్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తనిఖీ చేసారు. ముందుగా స్టేషన్ ఆవరణాన్ని, స్టేషన్ లోని రిసెప్షన్, లాకప్, మహిళా హెల్ప్ డెస్క్ , కంప్యూ టర్ గది, రైటర్ రూంల ను ఎస్పీ పరిశీలించా రు. వన్ టౌన్ సర్కిల్, పోలీసు స్టేషన్ పరిధి లోని శాంతి భద్రతల నిర్వహణ ఎలా అమలవుతుందని, గత సంవత్సరంలో స్టేషన్ పరిధిలో ఎన్ని కేసులు నమోదు చేశారు.ఎన్ని కేసులలో నిందితులకు శిక్షలు పడ్డాయి.. ఎక్కువగా ఎలాంటి నేరాలు, ఏ ఏ ప్రాంతాలలో జరుగు తున్నాయి..రోడ్ ప్రమాదాలు తదితర విషయాలపై జిల్లా ఎస్పీ స్టేషన్ అధికారు లతో ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ల లో నమోదైన హత్యలు, చోరీలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ , ఇతర గ్రేవ్,నాన్ కేసుల సి.డి ఫైల్స్ ను, పి.టి కేస్ ఫైల్స్ ను, యు ఐ%ఖ% కేసుల ఫైల్స్ ను ఎస్పి పరిశీలించారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తు న్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్ తదితర రికార్డ్స్ ను క్షుణంగా పరిశీలించి రికార్డ్స్ ను సక్రమంగా నిర్వహిం చాలని ఆదేశించారు.పెండింగ్ కేసుల్లో దర్యాప్తు తీరు తెన్ను లు, పురోగతిపై పోలీసు అధికారుల ద్వారా తెలుసుకొని సదరు కేసుల ఛేదిం పునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు.పెండింగ్ లో ఉన్న కేసు లను త్వరగా పూర్తిచే యాలని, గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కేసుల లో శిక్షల శాతం పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న వివిధ రకాల షీట్ లోని ముద్దాయిలపై ఉన్న కేసుల ప్రస్తుత పరిస్థితి, ఆ కేసుల్లో దర్యాప్తు, అరెస్ట్, కోర్టు లో పెండింగ్ ఉన్న కేసులు వాటి స్థితి గతులపై పోలీస్ అధికారులను ఆరా తీసి పలు సూచనలు తెలియచేసారు.దొంగతనాలు కేసుల్లో ప్రాపర్టీ రికవరీ శాతం పెంచాలని, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు కట్టడి చేయాలని, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పాత, కొత్త నేరస్థుల పై నిఘా ఉంచాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రోజు రాత్రి వేళల్లో గస్తీలు ముమ్మరం చేయాలని, తమ పరిధిలో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా , మద్యం త్రాగి డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసుస్టేషన్ల సిబ్బంది తో మాట్లాడి వారి విధులు, వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది టెక్నాలజీ, సాంకేతికంగా ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ ఫిర్యాదులతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, మహిళలు, చిన్నారులు, ఫిర్యాదులు ప్రత్యేక దృష్టి సారించాలని, డయల్ 112,కు కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించా లని ఆదేశించారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికా కుండా వారికి అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు.ఎస్పీ తో పాటు డీఎస్పీకేవి మహేష్, ఎస్పీ సిసి చిరంజీవి , సిఐలు రాజగోపాల్ నాయు డు, ఆంజనేయులు, కరీం, జీ.జనార్ధన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# సూపర్ జిఎస్టి.. సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే కందికుంట

**తలుపుల, మేజర్ న్యూస్ :** కదిరి శాసనసభ సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కోరుగుట్టపల్లి గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కందికుంట రైతులను ఉద్దేశించి మాట్లా డుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలు ఉపయోగించే వస్తువులు పనిముట్లపై ఇప్పుడు జీఎస్టీ 12శాతం నుంచి 5 శాతం కు తగ్గించినట్లు తెలిపారు. రైతు సోదరులు వ్యవసాయ ట్రాక్టర్ల విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్, డ్రోన్ల ,వివిధ పరికరాల మీద 5 శాతం జిఎస్టితో రైతులకు లాభం చేకూరుతుందని, రైతు ఇది గమనించి వారికి కావాల్సిన యాంత్రి కరణ పనిముట్లను తీసుకొని రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరచుకొని ఆదాయాన్ని రెట్టింపు చేసుకునే ప్రక్రియను రైతులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్ భాను, మండల నాయకులు, తహసీల్దార్ రెడ్డి శేఖర్ ఎంపీడీవో నసిమా, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్, ఉద్యానవన, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**హెచ్ఎన్ఎస్ఎస్ కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట**

తలుపుల మండలంలో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కొండారెడ్డి చెరువు, మండల చెరువులు అన్ని నింపే ప్రక్రియలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పరిశీలించడం జరిగింది. హంద్రీ నీవా కాలువ గట్టుపై ఎమ్మెల్యే కందికుంట నడుచుకుంటూ వెళ్లి... హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులతో కలిసి కొండారెడ్డి చెరువు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, పరిశీలకులు వాహిద్ హుస్సేన్, తలుపుల మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

**ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట**

తలుపుల మండల మేజర్ పంచాయతీ కురుగుట్టపల్లి లో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే కందికుంట లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్ళి పింఛన్ పంపిణి చేయడంతో పాటు ఏమైనా సమస్యలు ఉన్నాయని ప్రజలను ఎమ్మెల్యే ఆరా తీయడం జరిగింది.

# సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు.బుధవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి దగ్గర గల ప్రశాంతి గ్రామం పోస్ట్ ఆఫీస్ వీధి లోని లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లబ్దిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్దిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లకు సంబంధించి 2,63, 987 మందికి రూ. 115.54 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం 7.00 గంటల నుండే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సొమ్మును 4,790 మంది సచివాలయ సిబ్బంది పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. మొదటిరోజు తీసుకొని వారు 2వ తేదీ సెలవు కావడంతో 3వ తేదీ న సచివాలయాల్లో పింఛన్ సొమ్మును పొందవచ్చునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పి డి నరసయ్య, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.

# నూతన స్మార్ట్ రేషన్ కార్డులను డీలర్ శ్రీధర్ రెడ్డి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిన క్రమంలోనే క్యూఆర్ కోడ్ తో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకురావడం జరిగిందని మండలం లోని దుగినేపల్లి చౌక ధాన్యపు డిపో డీలర్ కే. శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు చౌక ధాన్యపు డిపో పరిధిలో దుగినేపల్లి, గొల్లవారి పల్లి, కనసానివారి పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు డీలర్ శ్రీధర్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం డీలర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజా పంపిణీ అస్త వ్యస్తంగా మార్చిందని విమర్శించారు. స్మార్ట్ కార్డు తో అనేక ప్రయోజనాలు సైతం పొందవచ్చని డీలర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు 24/7 విధంగా నిత్య వసర సరుకులు పంపిణీ చేయడానికి మళ్లీ డీలర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ప్రజలకు నిత్యావసర సరుకులు పారదర్శకంగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు బియ్యం, చక్కెర, కందిబెడలుతో పాటు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట




**కదిరి, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండల కేంద్రంలో బుధవారం సూపర్ జీఎస్టి.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని టిడిపికి నాయకులు నిర్వహించగా.. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. జీఎస్టీ 2.%ా% వల్ల రైతాంగానికి ఎంతో లబ్ధి చేకూరిందంటూ రైతులతో కలిసి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ డాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ గతంలో 4 శ్లాబుల్లో జీఎస్టీ ఉండగా, ఇప్పుడు వాటిని రెండే శ్లాబు లకు కుదించారు. దీంతో పాటే పేద, మధ్య తరగతి ప్రజ లకు అవసరమైన వస్తువులపై 18, 12 శాతం పన్నును ఏకంగా 5 శాతానికి తగ్గించారు. అలాగే కొన్ని వస్తువుల పై పన్నును సున్నా చేసింది కేంద్ర ప్రభుత్వమని తెలియజేశారు. దీంతో ప్రజలు నిత్యం ఉప యోగించే వస్తువుల ధరలు భారీగా తగ్గి, పండుగ ఆనందం రెట్టింపు అయినట్లు పేర్కొన్నారు. వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలది అని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ పరిశీలకులు వహీద్ హుస్సేన్, కూటమి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి తగ్గింపు



**అగళి మేజర్ న్యూస్:** అగళి వ్యవసాయ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం అగళి గ్రామం పురవీధుల గుండా రైతులు, ట్రాక్టర్లతో ఫ్లెక్సీలు కట్టుకొని మండల అధికారులు రైతులతో కలిసి ర్యాలీగా వెళుతూ వ్యవసాయ యంత్రాలపై జిఎస్టి తగ్గింపు పై ప్రజలకు తెలియజేస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ రైతు ట్రాక్టర్లు టైర్లు ట్రాక్టర్లు విడిభాగాలు హైడ్రాలిక్ పంపు, ఎరువులు అమ్మోనియా సల్ఫ్యూరిక్ ఆమ్లము నైట్రిక్ ఆమ్లము, బయో పురుగు మందులు, సూక్ష్మ పోషకాలను,పాలు, వెన్న,నెయ్యి, చేపల ఉత్పత్తులు తయారుచేసిన నిల్వ చేసిన కూరగాయలు పండ్లు గింజలు సౌర శక్తితో నడిచే పరికరాలు పన్నును 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ వ్యవసాయ అధికారి నాగరాజు, తహసిల్దార్ సుబ్బారావు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఈఓఆర్డి పద్మ, మాజీ సర్పంచ్ రవికుమార్ రైతులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ సెలక్షన్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు



**కదిరి, మేజర్ న్యూస్ :** అనంతపురంలోని ఇండోర్ స్టేడియం నందు బుధవారం ఎస్ జి ఎఫ్ఐ బాక్సింగ్ సెలక్షన్ పోటీలలో విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొ నడం జరిగిందని, విద్యార్థులను అనం తపురం స్కూల్ సెక్రె టరీ శ్రీనివాసులు అభి నందనలు తెలియ జేశారు. బాక్సింగ్ కేవలం శారీరిక సామర్థ్యాన్ని పెంచే క్రీడ మాత్రమే కాదని, ఆత్మవిశ్వాసం నిర్ణయక శక్తి అనుకూ లత వంటి విలువ లను విద్యార్థులలో పెంపొందిస్తుంది అన్నారు. ఈ పోటీ లలో కదిరి కోచ్ శిక్షావలి నేతృత్వంలో విద్యార్థులు ప్రగ్నేష్, జనార్ధన్, ఫర్హానా, రాజేష్ తదితరులు గెలుపొందడం జరిగిం దన్నారు. అలాగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ కు డింబు శ్రీ ,ఆశీర్వాద్, నూర్ మహమ్మద్ లు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా సెక్రెటరీ శకుంతలమ్మ, ఇన్స్ట్రక్టర్ కిరణ్ నికిత, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రతా పింఛన్లను ప్రవేశపెట్టింది టీడీపీ ప్రభుత్వమే

**- మంత్రి సవిత**

**రొద్దం, మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హమి నిలబెట్టుకోన్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని మంత్రి సవిత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చెరుకూరు గ్రామంలో పెన్షన్లు, ఉచిత సిలిండర్లు, నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, మంత్రి పంపిణీ చేశారు. రొద్దం మండల వ్యాప్తంగా ఏడాదిన్నర కాలంలోనే సుమారుగా 6కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు పూర్తి చేసామని త్వరలో మరిన్ని సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఉప్పరపల్లి రోడ్డు మరియు చోలేమరి గ్రామానికి త్వరలో భూమి పూజ చేస్తామని తెలిపారు. నల్లూరు, ఆర్ కొట్టాల, దొడగట్ట పెద్ద కోడపల్లి కందుకూర్లపల్లి నల్లూరు నుంచి దందేపల్లికి బీటీ రోడ్ ఎల్ జి బి నగర్ రోడ్డు వరకు పూర్తి చేసామని, ఆగిపోయిన ఎం జె పి భవనాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లతో పాటు రేషన్ కార్డులు కూడా అందజేస్తామని అదేవిధంగా హౌసింగ్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే రొద్దం మండల వ్యాప్తంగా అర్హులైన 191 మందికి కొత్త రేషన్ కార్డులు అందచేసామని, అక్టోబర్ 4 న రాష్ట్రవ్యాప్తంగా సొంత ఆటో కలిగి ఉన్న వ్యక్తులకు ఆటో సేవలకు కింద ప్రతి ఒక్కరికి



15000 రూపాయలు అందజేస్తామన్నారు. అతి తక్కువ కాలంలోనే సూపర్ సిక్స్ తో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేశామని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక వైసీపీ నాయకులు విషం కక్కుతున్నారని, కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, ఈ చిన్నప్పయ్య, సింగల్ విండో అధ్యక్షుడు వీరాంజనేయులు, మండల కన్వీనర్ నరహరి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంత తోపువైతే.. ఐదేళ్లలో ఇళ్లు ఎందుకు కట్టలేదు..

**ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత కౌంటర్**

**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్న ఎమ్మెల్యే**

**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** పేదలకు ఇళ్లు నిర్మిస్తామని కోట్ల రూపాయలు అవినీతి చేసిందే కాకుండా.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడంటూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు అంత తోపువే అయితే ఐదేళ్లలో ఎందుకు ఇళ్లు నిర్మించలేదని ప్రశ్నించారు. రామగిరి మండలం పేరూరు పంచాయతీ దుబ్బార్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. అలాగే పాత రేషన్ కార్డుల స్థానంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 7గంటలకే ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ప్రజలు సంతోషంగా చెబుతున్నారన్నారు. . మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై తీవ్రంగా స్పందించారు. రాక్రీట్ సంస్థ పేరుతో గత



ప్రభుత్వంలో జరిగిన దోపిడీ వందల కోట్లలో ఉందన్నారు. దీనిపై ఇప్పటికే అధికారులు కూడా నివేదికలు ఇచ్చారన్నారు. త్వరలోనే వీటిపై చర్యలు కూడా ఉంటాయన్నారు. ఐదేళ్ల పాటు పేదల సొమ్మును దోపిడీ చేసిందే కాక.. ఇప్పుడు మళ్లీ తగుదునమ్మా అంటూ ఇళ్లు కడుతానంటున్నారన్నారు. దీనికి తోడు నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తల్ని, నాయకుల్ని రెచ్చగొట్టి పోతున్నారన్నారు. మీ డిజిటల్ బుక్కులకు, బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మితే అమాయక కార్యకర్తలు, నాయకులు కూడా కేసుల్లో ఇరుక్కుని ఇబ్బందులు పడుతారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## భూగర్భ జలాలు

## పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

**చెరువులలో శాశ్వతంగా నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో సంవత్సరంలోగా అన్ని చెరువులలో శాశ్వతంగా నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూజిల్లాలో ఉన్న అన్ని ఇరిగేషన్ ట్యాంకులలో నీటిని నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీరు వృధా కాకుండా నీటి సంరక్షణ పనులను చేపట్టాలన్నారు. సంవత్సరం కాలంలోగా జిల్లాలో ఉన్న అన్ని చెరువులు, నీటి ట్యాంకులలో శాశ్వతంగా నీరు ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం పాండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణను పెంచాలని, వ్యవసాయ పంటలపై శ్రద్ధ చూపాలన్నారు. మండల స్థాయిలో నీటి సంరక్షణ సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం నీటి నిల్వలు ఎంత ఉండేది, ఎంత మేర నీటిని ఖర్చు చేసేది, పంటలకు ఎంత నీటి అవసరం తదితర వివరాలను తెలపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో చిన్న నీటిపారుదల శాఖ ఈఈ గురుమూర్తి, డిఈ గంగాద్రి, ఏఈ షబానా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఇంచార్జ్ పిడి శ్రీలక్ష్మి, హంద్రీనీవా సుజల స్రవంతి ఎస్ఈ రాజా స్వరూప్, డిఈ మురళి పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు

## విజయ దశమి శుభాకాంక్షలు

**అనంతపురం ఎస్పీ.జగదీష్**

**సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి**

**దేవి ఉత్సవాలు జరిగే దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ జగదీష్ విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేవి నవరాత్రి ఉత్సవాలుదసరా వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు చేపట్టారు. దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే అమ్మవారి ఆలయాలు, శమీ వృక్షాలున్న ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బందోబస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశారు. గస్తీ పెంచారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హెల్డ్ డివైస్ (పాపిల్లాన్ మొబైల్ డివైస్) ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. వీటితో పాటు డ్రోన్ కెమేరాలను ఎగురవేసి భక్తాదుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణపై దృష్టి సారించారు.



## దేవి శరన్నవరాత్రి

## ఉత్సవాల్లో పరిటాల సునీత, శ్రీరామ్

**మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమిచ్చిన ఎల్లమ్మ అమ్మవారు**



చెన్నేకొత్తపల్లి :(మేజర్ న్యూస్)రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులతో కలిసి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు ప్రతిరోజు ఒక రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. మంగళవారం మహిషాసుర మర్దిని అవతారంలో ఎల్లమ్మ అమ్మవారు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ పెళ్లిరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోడలు పరిటాల జ్ఞానతో కలిసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిమీద ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ దంపతులు ఆకాంక్షించారు.

## 1వ తేదీనే వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమిదే

**- టిడిపి నాయకులు కొత్తపేట ఆది**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రతి ఇంటికి వెళ్లి ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందని టిడిపి జిల్లా నాయకులు కొత్తపేట ఆది పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 36వ వార్డులో టిడిపి నాయకులు కొత్తపేట ఆది తోపాటు, లక్ష్మణ స్వామి బిల్లే రామకృష్ణ, సివి ప్రసాద్, అమర్, దుస్సా ప్రవీణ్ తో పాటు సచివాలయ సిబ్బంది కలసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్తపేట ఆది మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను పంపిణీ చేసి రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాన్ని చూరగొంటోందన్నారు. ధర్మవరంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ నేతృత్వంలో ప్రధానంగా చేనేతలు, రైతన్నల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో

## ఘనంగా ఆయుధ పూజ..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ కార్యాలయంలోదుర్గా దేవికి,పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ ఏటా ఆనవాయితీగా చేపట్టే ఆయుధ పూజను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఎస్పీ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని పూజలు నిర్వహించారు. పోలీసు ఆయుధాగారంలో పోలీసులు వినియోగించే ప్రతీ ఆయుధాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పీ విజయకుమార్ , ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్పీ సిసి చిరంజీవి , ఆర్ఐ లు వలి, మహేష్, రవికుమార్, సిఐలు సురేష్, నరేందర్ రెడ్డి, శివాంజనేయులు,మారుతి శంకర్, ఎస్సైలు , ఆర్ఎస్ఐలు, డిపిఓ ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ జీ స్ టీపై రైతులకు అవగాహన సదస్సు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** :మండల కేంద్రములో వ్యవసాయ ఉత్పత్తులపై సూపర్ జీఎస్టి- సూపర్ సేవింగ్స్ పైన జరిగిన అవగాహనా సదస్సు నోడల్ అధికారి అయిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి సదా శివ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశం లో కూట మి ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించిన అన్ని ఉత్పత్తులపై 12% నుండి 5% నికి తగ్గించి రైతులకు లబ్ది చేకూర్చినద ని తెలియజేసారు. అనంతరం వ్యవసాయధికారి మాట్లాడుతూ ట్రాక్టర్ ఇంజిన్ పైన 12% నుండి 5% నికి ట్రాక్టర్ పరికరాలైన టైర్లు ట్యూబ్ లు హైడ్రా ల్లిక్ పంపులపై 18% నుండి 5% నికి డ్రిప్ లు స్ప్రింక్లర్స్ పంటకోత పరికరాలపై 12% నుండి 5% నికి,అమ్మోనియా, సల్ఫ్యూరిక్ ఆసిడ్, నైటీక్ ఆసిడ్ కు సంబంధించించిన ముడిస రుకుపై 18% నుండి 5% నికి, సూక్ష మ పోషక ఎరువులపై12% నుండి 5% నికి డైరీ ఉత్పత్తులైన బట్టర్ నెయ్యి పై 12% నుండి 5% నికి పాల క్యాన్ లపై 12% నుండి 5% నికి వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేసే వాహనాలపై ఉన్న పన్ను ను 28% నుండి 18% తగ్గించడ మైనదని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణాధికారిని శైలజ, మైక్రో ఇరిగేషన్ అధికారిని హరిత, గ్రామ కార్యదర్శి శ్రీనివాసులు, గ్రామ ఉద్యానసహాయకులు, బహుళార్థ విస్తరణ అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్లకు యూనిఫాం పంపిణీ

**మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, కమిషనర్ పగడాల జగన్నాథ్.**



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం మున్సిపల్ కార్మికులకు పబ్లిక్ హెల్త్ మరియు ఇంజనీరింగ్ వర్కర్లకు దసరా పండుగ సందర్భంగా చైర్మన్ నరసింహారాజు కమిషనర్ పగడాల జగన్నాథ్ ఆధ్వర్యంలో వారికి యూనిఫామ్ ను అదేవిధంగా మహిళలకు చీరలను వారు పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ వద్ద జరిగిన సమావేశంలో మున్సిపల్ వర్కర్లకు ఎప్పటికప్పుడు చేదోడు వాదోడుగా ఉంటామని మరియు వారి సమస్యలు వెంటనే పరిష్కరించడానికి సర్వదా ప్రయత్నిస్తామన్నారు. కార్మికులు వారి విధి నిర్వహణలో ఎటువంటి అంతరాయము లేకుండా విధులు నిర్వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ నరసింహ రాజు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ, స్వచ్ఛోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ మెప్మా సిబ్బంది అందరూ ఈ కార్యక్రమం నిర్వహణలో సహాయ సహకారాలు అందించారన్నారు. ప్రధాన రహదారులలో మొక్కలు నాటడం, పాత మార్కెట్ సంత మార్కెట్, జూనియర్ కాలేజ్ ప్రాంతాలలో శుభ్రం చేయడం జరిగిందన్నారు. చెత్త ఎక్కువగా వేయు ప్రాంతాల్లో శుభ్రపరచి మెప్మా సిబ్బందితో ముగ్గులు వేయించి వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వెంకట లక్ష్మమ్మ, మేనేజర్ చంద్రమౌళి, మెప్మా సీవో నాగేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ (ఇంచార్జ్) మేరీ సీయోన్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పింఛన్ వరం లాంటిది



**అగళి మేజర్ న్యూస్ :**పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వరం లాంటిదని జెడ్పిటిసి ఉమేష్ పేర్కొన్నారు. బుధవారం జెడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామిలు ప్రభుత్వ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రతినెల 1వ తేదీనే ఉదయం లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడంతో పింఛన్ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వ్యక్తపరుస్తున్నారని జెడ్పిటిసి తెలిపారు. రేషన్ సరుకులను కూడా ప్రతి నెల ఒకటవ తేదీనే ఉచితంగా పంపిణీ చేయడంతో దసరా పండుగను ఎంతో సంతోషంగా ప్రజలు జరుపుకుంటున్నారని జెడ్పిటిసి ఉమేష్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా అత్యధిక పింఛన్లను ఇస్తున్నామని జెడ్పిటిసి ఉమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివ రాములు,పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పిసి నాగరాజు స్వామి నియామకం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** మండలంలోని దేమకేతేపల్లి గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పిసి నాగరాజు స్వామిని నియమించి నట్లు టిడిపి నాయకులు తెలి పారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో తనకు ఈ పదవికి ఎంపిక చేయడం జరిగిందని, ఎమ్మెల్యే నమ్మకాన్ని మమ్ము చేయకుండా కృషి చేస్తానని, ఎమ్మెల్యే బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలియజే స్తున్నట్లు పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన టిడిపి నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# అధిక రేట్లకు వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

**ఎంపీడీవో శ్రీనివాసులు**



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని కిరాణా దుకాణ షాపుల యజమానులు అన్ని వస్తువులు పైన తగ్గిన జీఎస్టీ తో అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్య లు తప్పవని మండల అభివృద్ధి అధికారి గంధం శ్రీనివాసులు తెలిపారు. నల్లమాడ పంచాయతీలోని అరవాండ్లపల్లి గ్రామంలో బుధవారం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం వల్ల ప్రతి కుటుంబానికి రూ.15,000/- వరకు ఆదాయం కలగుతుందని, నిత్యావసర సరుకులు, గృహోపకరణ వస్తువుల ధరలు తగ్గాయని, ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అలా కాకుండా నిబంధనలకు వ్యతిరేకంగా విక్రయాలు నిర్వహిస్తు న్నారని ఫిర్యాదు చేస్తే చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సచివాలయ సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్కు ఆధ్వర్యంలో జీఎస్టీ పైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు, విహెచ్ ఎలు, ఎంపీఈఓ రంగాచారి, నాయకులు, రైతులు ఉన్నారు.

# శ్రీ మహిషాసుర మర్దిని దివ్య అలంకరణలో వాసవి మాత



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** శరన్నవరాత్రులలో భాగంగా తొమ్మిదో రోజున బుధవారం స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ మహిషాసుర మర్దిని దివ్యాలంకరణ లో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలు, అభిషేకాలు, మహా మంగళ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ నిర్వహించారు.

# భక్తులను మంత్ర ముగ్ధులను చేసిన అమ్మవారు



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని కన్యకా పరమేశ్వరఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసా గాలి. పదవరోజు కన్యకా పరమేశ్వరి అమ్మవారు వాసవి మాత అలంకరణలో భక్తులకు దర్శనమి చ్చారు. కన్యకా పరమేశ్వరి అమ్మ వారు వాసవి మాతగా అలంక రణలో భక్తులకు దర్శనం ఇవ్వగా .. అమ్మ వారి దివ్యలంకరణను చూసిన భక్తులు మంత్రముగ్ధుల య్యారు. అమ్మవారి నీ దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.

# మహిషాసుర మర్దిని అలంకరణలో మల్లాలమ్మ దేవి



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి వద్ద ఉన్న మల్లాలమ్మ ఆలయంలో శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు మహిషా సుర మర్దిని అలంక రణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది.

# వృద్ధురాలి మెడలో నుంచి గొలుసు దోపిడి చేసిన ముద్దాయిలు అరెస్ట్




**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని చౌడేపల్లి గ్రామంలో రాత్రి సుమారు 12 సమయంలో లక్షమ్మ అనే వృద్ధురాలు 80 నిద్ర పోతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన బి.సిద్ధారెడ్డి, ఎం. రాజశేఖర్ లు 18 గ్రాముల బంగారు చైన్ ను దోపిడీ చేసి ఆమెను బెదిరించి పారిపోయారు. బుధవారం మధ్యాహ్నం మహమ్మదాబాద్ క్రాస్ సమీపంలో నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇద్దరు ముద్దాయిలు ను అరెస్ట్ చేసి, వారి నుండి 18 గ్రాముల బంగారం చైన్ రికవరీ చేసినట్లు తెలిపారు. ఇద్దరు నిందితులను రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. మండలంలో ఎవరైనా ఇలాంటి చర్యలకి పాల్పడితే వారిపై కఠిన చర్యలతో పాటు వారిపై రౌడీ షిట్ ఓపెన్ చేస్తామని సిఐ హెచ్చరించారు.

# పులమతి పాఠశాల విద్యార్థుల ఇంటర్న్‌షిప్ శిక్షణ కార్యక్రమం

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులమతి విద్యార్థులు వృత్తి విద్య కోర్సులో భాగంగా ఇంటర్న్ షిప్ కోసం సెప్టెంబర్ 22వ తేదీ నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు 10 రోజులపాటు 12 మంది విద్యార్థులు హిందూపురం పట్టణం నందు గల వివిధ ఎలక్ట్రానిక్ షాప్స్ నందు శిక్షణ తీసుకోవడం జరిగింది. ఇందులో విద్యార్థులు మోటార్లను ఎలా బిగించాలి ,వాటిని రిపేర్ చేసే విధానము మరియు ఫ్యాన్ మోటార్స్ ఎలా ఉంటాయి,వాటిని రిపేర్ చేసే విధానము అలాగే మిక్సీ లు ఎలా రిపేర్ చేయవచ్చు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలకు సంబంధించినటువంటి శిక్షణ తెలుసుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జీవి సుబ్బారావు , వృత్తి విద్య శిక్షకులు నాగరత్న తెలియజేశారు.

# కంచి సముద్రంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు ..

**విగ్రహం ఏర్పాటుచేసిన గ్రామస్తులు...**



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోగల కంచి సముద్రం గ్రామం దుర్గాదేవి విగ్రహం గ్రామస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది బుధవారం నాడు గ్రామస్తులు దుర్గాదేవి విగ్రహానికి ప్రత్యేకంగా పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత పది రోజులుగా ప్రతిరోజు ఒక్కొక్క అలంకారం నిర్వహిస్తున్నామని తెలిపారు బుధవారం నాడు అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది , దుర్గా దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని దుర్గాదేవిని పూజించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంచార్జ్ ఈరలక్కప్ప.



**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి ఎంపీ మిథున్ రెడ్డి అదేవిధంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తిరుపతి పట్టణంలో బుధవారం వైయస్సార్ సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరల కప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వంలో అక్రమ లిక్కర్ స్కామ్ లో 71 ఒక్కరోజుల జైలు జీవితం గడిపి సోమవారం బెయిల్ పై విడుదలైన సందర్భంగా ఆయనను ఈరలకప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మడకశిర తాజా రాజకీయ పరిస్థితిని ఇంచార్జ్ ఈరలకప్పను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం



**అమడగూరు, మేజర్ న్యూస్:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి జీఎస్టీ తగ్గింపు పై ట్రాక్టర్ ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు, 12 రకాల బయో పురుగు మందులపై గతం లో 12శాతం గా ఉన్న జిఎస్టి ని 7 శాతం వరకు తగ్గించారు. అలాగే డ్రోన్ లపై గతం లో 18 శాతం ఉన్న డిఎస్పి ని 13 శాతంకు తగ్గించారని రైతులకు వివరించారు. కావున రైతు లు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్య క్షులు రామిశెట్టి వేమనారాయణ, కిషన్ మోర్చ ఆర్గానిక్ స్టేట్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు, సుబ్బిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు, సురేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు హైదర్, సత్యసాయి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రెడ్డప్ప , నంజి రెడ్డి, వెంకట నారాయణ, ఉపా ధ్యక్షుడు,గంగులప్ప, ఏ ఈ ఓ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని... కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



సింగనమల పిసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : ఇటీవల డీఎస్సీ - 2025 లో ఎంపికైన ఉపాధ్యాయులకు సంబంధించి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం బుక్కరాయ సముద్రం మండలకేంద్రంలోని విజయ భారతి డి ఈ డి కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి ఉపాధ్యాయుల శిక్షణ ఏర్పాటులను పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ద్వారా ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఇటీవల డీఎస్సీ 20 25 లో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు ఈనెల 3 నుండి 10 వరకు జరుగు తున్నందున ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 4 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా ప్రస్తుత శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు అవసరమైన మేరకు వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఈ శిక్షణ కార్యక్రమం రెసిడెన్షియల్ విధానంలో ఉంటుందని అందువల్ల ఎంపికైన ఉపాధ్యాయులు తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థి లేటెస్ట్ అడ్వాయిడ్ ఫోన్ తీసుకురావాల్సి ఉంటుందన్నారు అపాయింట్మెంట్ ఆర్డర్ నియామక పత్రాలు కూడా వెంట తీసుకొని రావాలని, శిక్షణసమయంలో అభ్యర్థులకు అవసరమయ్యే వ్యక్తిగత వస్తువులు కూడా తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. నూతనగా ఎంపికైన టీచర్లకు శిక్షణ ముగిసే వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎవరైనా అభ్యర్థుల శిక్షణకు హాజరు కానట్లయితే అలాంటి వారు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందాల్సి ఉంటున్నందున అలసత్వం ప్రద ర్శించకుండా 100%ఎంపికైన ఉపాధ్యాయులు అందరూ శిక్షణకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శిక్షణ సమయంలో ఉపాధ్యాయులకు అకాడమిక్ క్యాలెండర్ హ్యాండ్ బుక్ తదితర వస్తు సామాగ్రిని అందించాలని విద్యా మరియు సమగ్ర శిక్ష శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శిక్షణ కేంద్రంలో త్రాగునీటి వసతి ,నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు,పారిశుద్ధ్య పనులు తదితరు అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి పనులనుపూర్తిచేయాలన్నారు. ప్రస్తుత శిక్షణ కేంద్రంలో 250 మంది పాల్గొంటున్నారని శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధన మేరకు ఆయా ప్రాంతాలకు సంబంధించి నియామకా పత్రాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఏపీసి శైలజ, డి ఈ ఓ ప్రసాద్ బాబు ఎంఈఓ సమీదా తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో సదాశివ తదితరులు పాల్గొన్నారు.







## బుట్టిలో నుంచి బయటికి వచ్చి భక్తులకు దర్శనం ఇచ్చిన ఎల్లమ్మ...



రామగిరి మేజర్ న్యూస్: దేవి నవరాత్రుల సందర్భంగా మండలం లోని అన్ని ఆలయాల్లో దేవీ నవరా త్రులు ఘనంగా నిర్వహించుకు న్నారు. రామగిరి మండలం లోని కొత్తగాది కుంట గ్రామంలో పురాతన మైన ఎల్లమ్మ ఆలయంలో దేవి నవరా త్రులు ఘనంగా అని ఆలయ నిర్వహకులు పరిటాల సాయి పేర్కొన్నారు. బుధవారం ఆయుధ పూజ సందర్భంగా బుట్టిలో నుంచి ఎల్లమ్మను బయటకు తీసి పూజలో పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలను నిర్వహించి, ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరించి ఎల్లమ్మ తల్లి శోభాయానంగా మహిళలు ఆలయంలో దీపాలను వెలిగించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మహిళలు ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి పసుపు కుంకుమ చీరలు ఇచ్చి తమ భక్తుని చాటుకున్నారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వహకులు పరిటాల సాయి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దేవి నవరాత్రుల సందర్భంగా పది రోజులపాటు అమ్మవారికి మమత ,ప్రసాద్ దంపతులు పూజలు నిర్వహించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజినల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము






# అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పెన్షన్ అందజేస్తాం

**- ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో ప్రతి కుటుంబంలోనూ ఆనందం వెల్లివిరుస్తోంది**
**- ధర్మవరం అబ్జర్వర్ నాగేంద్ర కుమార్**



(శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తుందని ధర్మవరం నియోజకవర్గ తెదేపా పరిశీలకులు నాగేంద్ర కుమార్ అన్నారు. పెన్షన్లు పంపిణీలో భాగంగా ఆయన ధర్మవరం పట్టణం ఇందిరానగర్, పీఆర్టీ విధులలో పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు రాష్ట్ర ఏపీ సీడ్స్ డైరెక్టర్,రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య,పట్టణ తెదేపా అధ్యక్షుడు పరిసేసుధాకర్, మదీనా మజీద్ కమిటీ అధ్యక్షులు నాగూర్ హుస్సేన్, రామకృష్ణ, వార్డు నాయకులు ఉరుముల ఈశ్వరయ్య గుద్దిటిఅనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మరియు రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్,హుసేన్ మాట్లాడుతూ,గత వైసిపి ప్రభుత్వ 5 ఏళ్ల హయాంలో రాష్ట్రం ఇరవై ఏళ్ళ వెనక్కి వెళ్లిందని వెనక్కి వెళ్లిన ఈ రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గారి సహకారంతో నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ గార్ల నాయకత్వంలో దేశంలోనే మన రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంలో 4వ స్థానంలో నిలిపారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వంపై పూర్తిస్థాయిలో సంతృప్తిగా ఉన్నారని, కేంద్రం జీఎస్టీ తగ్గింపుతో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి నెలకు 15 వేల రూపాయల వరకు ఆదా అవుతోందని ఈ సందర్భంగా వారన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 64 లక్షల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రతినెల ఒకటో తారీఖున పెన్షన్ దారిని ఇంటి వద్దకు వెళ్లి అందజేస్తున్నామని, తెలియజేశారు.వైసిపి నాయకులు సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడం లేదని తమ రోత పత్రికలో గగ్గోలు పెడుతున్నారని వైసిపి నాయకులు ప్రజలకు వద్దకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి అడిగి తెలుసుకుంటే ఎన్డీఏ ప్రభుత్వం ఎన్ని సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తుందో వాళ్లకు జ్ఞానోదయం కలుగుతుందని తెదేపా నాయకులు ఎద్దేవా చేశారు.

# వైఎస్సార్సీపీ కార్యకర్తల ఆయుధం" డిజిటల్ బుక్"





**డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ కరపత్రాల విడుదలలో మెట్టు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన "డిజిటల్ బుక్ " వైఎస్సార్సీపీ కార్యకర్తలకు వజ్రాయుధం లాంటిదని, టీడీపీ నాయకుల బెదిరింపులకు భయపడాల్సిన ఆగత్యం లేదని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కార్యకర్తల్లో జోష్ నింపారు. పట్టణంలోని తన స్వగృహంలో ఆయన నియోజకవర్గ పరిశీలకులు ఎల్ ఎం మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కె.ఉషారాణి, మెట్టు విశ్వనాథ్ రెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాళు శివ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, గుమ్మగట్ట ఎంపీపీ భవాని లతో కలిసి బుధవారం డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ఆధునికతలో భాగంగా రాష్ట్రంలో ఫ్యాక్షన్ ఆనవాళ్లు కనుమరుగయ్యాయని తెలిపారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు మంత్రి లోకేష్ మాత్రం రెడ్ బుక్ పేరుతో టీడీపీ నాయకుల్లో ఫ్యాక్షన్ ను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. అందుకు కౌంటర్ గా, వైఎస్సార్సీపీ కార్యకర్తల్లో మనోధైర్యం నింపేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. అయితే టీడీపీ నాయకుల రెడ్ బుక్ లాగా డిజిటల్ బుక్ పేరుతో దౌర్జన్యాలు చేయడం మన పార్టీ ఉద్దేశ్యం కాదన్నారు. మన పార్టీ నాయకులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని వైఎస్సార్సీపీ కార్యకర్తలకు అండగా నిలబడడమే డిజిటల్ బుక్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా దసరా పర్వదినం తరువాత గ్రామ, మండల కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిశీలకులు ఎల్ఎం మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా వైఎస్సార్ సీపీ మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు , అధికారులతో పాటు, ఉద్యోగులపై కూడా దౌర్జన్యాలు, దాడులు చేస్తూ, రాక్షస పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇది ఎన్నో రోజులు సాగదని, అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని కూటమి నాయకులు గుర్తెరగాలని హితవు పలికారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ముఖ్యంగా టీడీపీ నాయకులు తమ పంథాను మార్చుకోవాలని, లేకపోతే ఎత్తుకు పై ఎత్తు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, రాయదుర్గం, గుమ్మగట్ట, కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల కన్వీనర్లు జి. రామాంజినేయులు, లక్ష్మీకాంతారెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, బోయ రామాంజినేయులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు . నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంతెన నిర్మించండి

**కలెక్టరుకు వినతిపత్రం అందజేసిన జనసేన నాయకులు**



**బుక్కపట్నం మేజర్ న్యూస్** బుక్కపట్నం మండల కేంద్రంలో బుధవారం కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు వినతి పత్రాన్ని జనసేన నాయకులు అందజేశారు జనసేన నాయకుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ బుక్కపట్నం నల్లమ్మ గుడి దగ్గర ఉన్న వంతెన ఎత్తు తక్కువగా ఉండడంతో చెరువు మరువ పారడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని గతంలో చెరువు నీరు పారడంతో రెండు రోజులు రాకపోకలు బంద్ ఇబ్బందికి గురయ్యారనిబ్రిడ్జి నిర్మించాలని కోరారు అలాగే ఎమ్మార్వో ఆఫీస్ మరమ్మత్తులు స్మశాన వాటికి కంచ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలు నిలిచిపోవడంతో నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు

# బల్క్ డ్రగ్ పార్క్ ను ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలి

**- చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు సి లింగమయ్య**




అనంతపురంలో రూరల్ మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో మత్స్యకారుల జీవన ఉపాధిని దెబ్బతీసే విధంగా,పర్యావరణాన్ని తీవ్రంగా కలుషితం చేసే బల్క్ డ్రగ్ పార్క్ ను ఏర్పాటును తక్షణమే రద్దుచేసి గత 16 రోజులుగా రాజయ్యపేట గ్రామంలో మత్స్యకారులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలకాలని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆ ప్రాంతంలో హెటి రో కంపెనీ విడుదల చేసే రసాయనిక కాలుష్యాన్ని సముద్రంలో కలపడం వల్ల సముద్రతీరం కలుషితం అయి మత్స్య సంపద ను దెబ్బతీసే విధంగా ఉండటమే కాకుండా చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ కూడా ఆ కంపెనీ విడుదల చేసే కాలుష్యాన్ని దుర్వాసనకు తట్టుకోలేక తీవ్ర అనారోగ్య పాలవుతున్నారన్నారు.. ఈ నేపథ్యంలో రాజయ్యపేట మత్స్య కార్మికులు తమ జీవనోపాదిని దెబ్బ తీస్తూ వాతావరణం కాలుష్యం పై ఐక్యమై రాజకీయాలకతీతంగా ఆందోళన చేస్తున్నారన్నారు .ఈ మత్స్యకారుల ఆందోళన శిబిరాన్ని సందర్శించిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మత్స్యకారుల ఆందోళన సరిగ్గా అర్థం చేసుకోకుండా స్థానికేతర్లు మత్స్యకారులను రెచ్చగొడుతున్నారని ఆరోపణ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం అనవసర ప్రతిష్టకు పోకుండా ప్రజల ఆరోగ్యాన్ని, వాతావరణం కాలుష్యం పై వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తక్షణమే బల్క్ డ్రగ్ ఏర్పాటు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప , నాయి బ్రాహ్మ చేతి వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, నగర అధ్యక్షులు టిసి భూషణ, మత్స్యకారుల సంఘం భాస్కర్ వీరేష్, విశ్వబ్రాహ్మ లక్ష్మీనారాయణ ఆచారి, ఈశ్వరయ్య ఆచారి వద్దే ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం - ఆర్డీవో మహేష్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ను సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సాయి నగర్, నివాసితులు చారుగుండ్ల అహోబులప్ప, తండ్రి లేట్ శ్రీ ఓబులెసు, వయసు సుమారు 62 సంవత్సరాలు, ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు అని, ఆయన కుమార్తెల వృద్ధి, విద్య మరియు వివాహాల కోసం పూర్తి బాధ్యత వహించాడని, వృద్ధుడైన తనకు తన కుమార్తెలు ఏ విధమైన సహాయం లేదా సేవలు అందించకపోవడంతో ప్రస్తుతం పిటిషనర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి నెలనెలా అందుతున్న రూ.4,000లు వృద్ధాప్య పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. పిటిషనర్ తన కుమార్తెలు తన నిర్వాహణ , సంక్షేమ బాధ్యతను నిర్లక్ష్యం చేసారని కావున వృద్ధుల సంక్షేమ, పరిరక్షణ చట్టం ప్రకారం తనకు న్యాయం చేయాలని మాకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అనంతరం వారు పిటిషనర్ ఆర్థిక , వైద్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఇద్దరు కుమార్తెల నుండి నెలకు మొత్తం రూ.10,000లు (ప్రతి కుమార్తె నుంచి రూ.5,000లు) తన జీవనోపాధి, వైద్య ఖర్చుల కోసం చెల్లించాలని వారు తీర్పునిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలో గల వయో వృద్ధులు ఎవరైనా తమ సమస్యల గురించి తమను సంప్రదిస్తే విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. అలాగే వయో వృద్ధులైన తల్లి తండ్రుల పట్ల వారి సంతానం బాధ్యతగా వ్యవహరించి ఈ వయసులో వారిని జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. తదుపరి ఆవృద్ధులు ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో కతిజు న్ కుబ్రా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన జీఎస్టీతో తగ్గనున్న సాగు వ్యయం - ఏవో రవీంద్ర



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జీఎస్టీ స్లాబు ల్ కారణంగా రైతాం గానికి వ్యవసాయ సాగు ఖర్చులు తగ్గి భారీ ఉపశమనం లభిస్తుందని ఏవో రవీంద్ర తెలిపారు. బుధవారం మండ ల పరిధిలోని రామస్వా మి తండాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సూపర్ జిఎస్టి.. సూపర్ సేవింగ్స్ టు ఓ పై ప్రజలకు ప్రత్యేక అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏవో రవీంద్ర మాట్లాడుతూ నానాటికి పెరుగు తున్న నిత్యవసర వస్తువుల ధరలు, వ్యవసాయ సాగు పెట్టుబడుల కార ణంగా ఆర్థిక భారం మోస్తున్న రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన జిఎస్టి స్లాబు ల అమలు వలన ఆర్థిక భారం తగ్గుతుం దన్నారు. గతంలో ఐదు నుండి 18 శాతం వరకు ఉన్న పన్నులు ఐదు శాతానికి తగ్గడం జరుగుతుందని తద్వారా రైతాంగానికి అవ సరమైన విత్త నాలు, ఎరువులు, క్రిమిసంహా రక మందులు, వ్యవ సాయ యంత్రాలు పరికరాలు ఇతర ఉత్పత్తులు ధరలు భారీగా తగ్గుతాయని తద్వారా రైతులకు సాగువేయం తగ్గి ఆదాయం లభిస్తుంది అన్నారు అనం తరం నూతన జీఎస్టీ విధానం వలన తగ్గిన వ్యవసాయ ఉత్పత్తులు పరికరాల ధరలను రైతులకు ప్రజలకు వివరించారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్స్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ హేమలతా బాయి, పోడారాళ్లపల్లి సర్పంచ్ నాగ భూషణం, రామ స్వామి తండా సర్పంచ్ మినీ బాయ్, సచి వాలయ, వ్యవ సాయ శాఖ సిబ్బంది పలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న జీఎస్టీ స్లాబు ల తగ్గింపు కారణంగా వివిధ వర్గాల వినియో గదారులకు, ప్రజలకు లభిస్తున్న సత్ఫలితాల గురించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు సకాలంలో అవగాహన కల్పించాలని, సామాజిక పింఛన్లు సకాలంలో లబ్ధిదారులకు అందించాలని డివిజనల్ అభివృద్ధి అధికారి జనార్ధన్ రావు సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక సచివాలయాలను, పింఛన్ల పంపిణీ ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాల సిబ్బందితో ఆయన మాట్లాడుతూ తమ అవసరాల నిమిత్తం సచివాలయాలకు వచ్చి ప్రజలు, అర్జీదారుల పట్ల మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, కార్యాలయంలో అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని, అర్జీదారులకు సరైన సమాచారం అందించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ నూతన స్లాఫలవలన వినియోగదారులకు లభిస్తున్న ఫలితాలను, తగిన ధరలను, వివిధ సేవలు తెలియజేసేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో చేపట్టిన పింఛన్ల పంపిణీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి దివాకర్, పంచాయతీ సెక్రటరీ మంజులాదేవి, ఏపీఎం హేమలత తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న 67 మంది లబ్ధిదారులకు 21 లక్షల రూపాయల విలువగల చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆర్థికంగా మమ్మల్ని ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ నాగరాజు, తెదేపా నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

## -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతి ఏటా డీఎస్సీ నిర్వ హించాలని నిర్ణయించిందని, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో తాము కూడా ఏటా ఉచిత డీఎస్సీ శిక్షణ ఇచ్చేలా ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నా మని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. డీఎస్సీ అంటేనే టీడీపీ అని, టీడీపీ అంటేనే డీఎస్సీ అని వెల్లడిం చారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామం టూ జగన్ నిరుద్యో గయువతను అయిదే ళ్ల పాటు దగా చేశారని మండిపడ్డారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం లో ఇటీవల మెగా డీఎస్సీలో పెనుకొండ నియోజక వర్గం నుంచి టీచర్ పోస్టులు సాధించిన 70 మంది అభ్యర్థులకు మంత్రి సవిత బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వ హించిన కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. అనంతరం విలేక రులతో మాట్లాడుతూ, 2025 మెగా డీఎస్సీ లో టీచర్ పోస్టులు సాధించిన 15,941 మంది అభ్యర్థులకు ఇటీవల సీఎం చంద్రబాబు నియామక పత్రాలు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన ప్పుడు తన తొలి సంతకం మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్ పై పెట్టిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. కేవలం 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ దేనన్నారు. మెగా డీఎస్సీని అడ్డుకో డానికి వైసీపీ నాయకులు 105కు పైగా కోర్టుల్లో కేసులు వేశారన్నారు. వాట న్నింటినీ అధిగమించి డీఎస్పీ నిర్వహించిన ఘనత లోకేశ్ దేన్నా రు. సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో 15 ఏళ్లలో 14 సార్లు డీఎస్సీని నిర్వహించి, 1,96,619 టీచర్ ఉద్యోగాలిచ్చారన్నారు. అందుకే డీఎస్సీ అంటేనే టీడీపీ... టీడీపీ అంటేనే డీఎస్సీ అని అన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ కోసం బీసీ అభ్యర్థులకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఆరు వేల మందికి ఉచిత శిక్షణ అంద జేశామన్నారు. వారిలో 270 మంది టీచర్ ఉద్యోగాలు సాధిం చడంపై మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు.

**ఇకపై ఏటా డీఎస్సీ నోటిఫికేషన్**

ఇకపై ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయిం చారని మంత్రి సవిత తెలిపారు. బీసీ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఏటా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామ న్నారు. అత్యధిక బీసీ అభ్యర్థులు టీచర్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరప డడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

నిరుద్యోగులకు జగన్ దగా...

మెగా డీఎస్సీ నిర్వ హించడం ద్వారా బాబుతోనే జాబు అనే నిరుద్యోగుల భావన ను నిజం చేశామని మంత్రి సవిత వెల్లడిం చారు. నిరుద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టు కున్నామన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ జగన్ రాష్ట్రం లో ఉన్న నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేశాడన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ అనడంతో నిజమేనని నమ్మిన నిరుద్యోగ యువకులు కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లించి శిక్షణ పొందారన్నారు. అయిదేళ్లలో ఏనాడూ డీఎస్సీగాని, ఇతర పోటీ పరీక్షలుగాని నిర్వహించకుండా నిరుద్యోగులను జగన్ తీవ్ర నిరాశకు గురిచేశాడన్నారు. ఈ కార్యక్రమంలో నూతన టీచర్లతో పాటు వారి బంధువులు, తల్లిదం డ్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# డిజిటల్ యాప్ పోస్టర్ ఆవిష్కరణ కార్య క్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన కూడలి లో మండల వైకాపా వైస్ కన్వీనర్ వై.వి. శంకర్ నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కుల ఆధ్వర్యంలో బుధ వారం వైఎస్ఆర్ కార్యకర్తల కోసం డిజిటల్ యాప్ కార్యక్రమాన్ని నిర్వ హించి.. డిజిటల్ యాప్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రెడ్ బుక్ పేరుతో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత అభివృద్ధిని, సంక్షేమాన్ని పక్కన పెట్టి కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైనే దాడులకు దిగి కేసులు పెట్టడం, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియాను అనుచి వేయాలని చూడడం రెడ్ బుక్ ఉద్దేశం అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను కాపాడి, ధైర్యాన్ని నింపి ప్రస్తుతం కూటమి నాయకులు గానీ, అధికారులు గానీ దౌర్జన్యాలకు దిగితే డిజిటల్ యాప్ లో నమోదు చేసే విధంగా ఈ యాప్ ను కార్యకర్తల కోసం ఆవిష్కరించారన్నారు.. వైఎస్ఆర్ పార్టీ నాయకులు ..అధినాయకుడు నమ్మకంతో రెడ్ బుక్ రాజ్యాంగానికి బెదరకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సుకు పాటుపడాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ ఫయాజ్ అలీ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి నరసింహ గౌడ్,మాజీ ఎంపీపీ జగన్మోహన్, ఎంపీటీసీ ఇక్బాల్, గోపాల్ నాయక్, సూర్యనారాయణ రెడ్డి,మైను, శేఖర్ రెడ్డి,లోకేష్ నాయక్, రవిచంద్ర రెడ్డి, రాఘవ,మల్లికార్జుననాయుడు, నాగరాజు, బొజ్జప్ప, నూర్, ప్రభాకరరెడ్డి, ఫర్టిలైజర్ రామాంజులరెడ్డి, భాస్కర, కలుబండి ఇలియాస్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయుధ పూజ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవా లలో భాగంగా అతి వైభవంగా నిర్వహిం చుకుని సామాన్య ప్రజల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు తనకు ఉన్న దానిలో తాము నిర్వహిం చుకుంటున్న దుకాణాల నందు ఆయుధ పూజలు నిర్వహించు కోవడం ఆనవాయితీగా జరుగు తుంది. అందులో భాగంగానే పదవరోజు ఆయు ధ పూజ నిర్వహించుకుని తమ వస్తువులకు పూ జలు నిర్వహిస్తారు. నల్లమాడలో కట్టి పని చేసే గంగులప్ప కుటుంబ సభ్యులు బంధుమిత్రు లతో కలిసి పూజలు నిర్వహించారు.

# సంపూర్ణ గ్రామాల పారిశుద్ధ్యం పై అవగాహన



గలగల గ్రామంలో సంపూర్ణ పారిశుధ్యం పై అవగాహన కల్పించిన పంచాయితీ కార్యదర్శి లింగరాజు

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సంపూర్ణ పారిశుధ్యం పాటించడమే లక్ష్యంగా విధి నిర్వహణలో గల గల గ్రామ కార్యదర్శి విస్తృతంగా ప్రజల్లో చైత న్యం చేపట్టారు.

ఇందులో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ లో కార్యక్రమంగా గుమ్మగట్ట మండలం గల గల గ్రామపంచాయతీ తిమ్మాలాపురం పోవు దారిలో గ్రామంలో పశువుల నీటితోటిని శు భ్రం చేయించారు. పశువుల దాహార్తిని తీర్చే అందుకోసం రైతులు పశువుల నీటితోటాలను సద్వినియోగం చేసినందుకు భాగస్వామ్యం వహించాలని ఆయన సూచించారు.

# మహిళకు తక్షణమే పింఛన్ మంజూరు చేసిన ప్రభుత్వం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** హీరేహాళ్ మండలం పూలకుర్తి గ్రామంలో భర్త కృష్ణారెడ్డి మరణం తర్వాత ఆ స్థానంలో పింఛన్ల భార్య వి. అనంతలక్ష్మికి ప్రభుత్వం వెంటనే మంజూరు చేసింది.

కొత్త పింఛన్ ను బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ దోనప్ప. టిడిపి సినియరా నాయకుడు ఎస్. మంజు యువనాయకుడు సురేష్ రెడ్డి. అధికారులుతో కలిసి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మహిళ అనంతలక్ష్మి మాట్లాడుతూ భర్త చనిపోయిన వెంటనే పెన్షన్ను ప్రభుత్వం మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిషాసుర మర్దిని అలంకారంలో లేపాక్షి దుర్గాదేవి





**లేపాక్షి మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయంలో బుధవారం నాడు దుర్గాదేవి మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా పదవ రోజున శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి, ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ప్రతిరో జు ఒకొక అలంకారంలో దుర్గాదేవిని అలంక రించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు 11 వివిధ అలంకారంలో భక్తులకు దుర్గా దేవిని అలంకరించి దర్శన భాగ్యం కల్పిసు _న్నట్లు పేర్కొన్నారు బుధవారం నాడు ఆలయ అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీనరసింహాశర్మ లు దుర్గాదేవి, వీరభద్ర స్వాముల వారికి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, ఇదే గ్రామానికి చెందిన ఈడిగ రమేష్ బుధవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా అన్న దాన కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్ర మంలో ఈవో నరసింహమూర్తి, రాష్ట్ర టూరి జం డైరెక్టర్ జయప్ప, ఎంపీటీసీ లలితమ్మ, కన్వీనర్ అభిలాష్, బిజెపి కన్వీనర్ నరసిం హమూర్తి, సిటీ ఆంజనేయులు, అనిల్, సతీష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయం వద్ద అన్నదానం


## ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు



**లేపాక్షి మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి ఆల యం లో టిడిపి నా యకులు ప్రత్యేక పూ జలు నిర్వహించారు దసరా పండుగ సంద ర్భంగా ప్రతి ఏడాది దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఒకరోజున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకుడు ఈ రమేష్ పేర్కొన్నారు, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలు గుదేశం పార్టీ అఖండ విజయాలు సాధించాలని వేడుకున్నట్లు తెలిపారు, అదేవిధంగా లేపాక్షి ఆలయం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఈ జయప్ప, కన్వీనర్ అభిలాష్, బిజెపి కన్వీనర్ నరసిం హమూర్తి, ఎంపీటీసీ లలితమ్మ, మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్షావలి, లేపాక్షి చెరువు ప్రెసిడెంట్ సిటీ ఆంజనేయులు, నాయకుల అనిల్, సతీష్, మూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయానికి గురవుతున్న వైసీపీ కార్యకర్తలకు కొండంత అండ డిజిటల్ బుక్

## మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవింద్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అక్రమ కేసులతో వైసీపీ శ్రేణులు గురవుతున్న వారికోసం తమ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ తీసుకొచ్చారు.. ఈ నేపథ్యంలో ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారి సమస్యను బార్కోడ్ రూపంలో స్కానింగ్ చేసి డిజిటల్ బుక్కుగా వినియోగించుకోవడం ద్వారా తమ సమస్యను అధికారంలోకి వచ్చిన తర్వాత ఫలానా అధికారి ఇబ్బంది పెడుతున్నాడని, పలానా అధికార పార్టీ నాయకుడు దౌర్జన్యం చేస్తున్నాడని అందులో డిజిటల్ బుక్ లో పంపగలిగితే ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యను సగటు కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటుందని మాజీ ఎమ్మెల్యే మెట్టు వ్యాఖ్యానించారు.. ప్రతి కార్యకర్త ధైర్యంగా ముందుకు పోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.. ఈ కార్యక్రమంలో పరిశీలకుడు ఎల్ఎం మోహన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు హెచ్ కె హనుమంత్ రెడ్డి, హనుమాపురం శ్రీరామ్ రెడ్డి, మురడి ఈశ్వర్ రెడ్డి, నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, టేక్ రాజ్, కళ్ళెం చిత్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** ఇటీవల డీఎస్సీ - 2025 లో ఎంపికైన ఉపాధ్యాయులకు సంబంధించి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తనిఖీ చేశారు. బుధవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని విజయ భారతి డి ఈ డి కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి ఉపాధ్యాయుల శిక్షణ ఏర్పాటులను పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ద్వారా ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఇటీవల డీఎస్సీ 2025 లో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు ఈనెల 3 నుండి 10 వరకు జరుగుతున్నందున ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 4 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా ప్రస్తుత శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు అవసరమైన మేరకు వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఈ శిక్షణ కార్యక్రమం రెసిడెన్షియల్ విధానంలో ఉంటుందని అందువల్ల ఎంపికైన ఉపాధ్యాయులు తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాల్సి ఉం టుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థి లేటెస్ట్ అడ్వాయిడ్ ఫోన్ తీసుకురావాల్సి ఉంటుం దన్నారు అపాయింట్మెంట్ ఆర్డర్ నియామక పత్రాలు కూడా వెంట తీసుకొని రావాలని, శిక్షణ సమయంలోఅభ్యర్థులకు అవ సరమయ్యే వ్యక్తిగత వస్తువులు కూడా తెచ్చుకోవాల్సి ఉంటు ందన్నారు. నూతనగా ఎంపికైన టీచర్లకు శిక్షణ ముగిసే వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. ఎవరైనా అభ్య ర్థుల శిక్షణకు హాజరు కానట్లయితే అలాంటి వారు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందాల్సి ఉంటు న్నందున అలసత్వం ప్రదర్శించకుండా 100% ఎంపికైన ఉపాధ్యాయులు అందరూ శిక్షణకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శిక్షణ సమయంలో ఉపాధ్యా యులకు అకాడమిక్ క్యాలెండర్ హ్యాండ్ బుక్ తదితర వస్తు సామాగ్రిని అందించాలని విద్యా మరియు సమగ్ర శిక్ష శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శిక్షణ కేంద్రంలో త్రాగునీటి వసతి ,నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు,పారిశుద్ధ్య పనులు తదితరు అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి పనులను పూర్తిచేయాలన్నారు. ప్రస్తుత శిక్షణ కేంద్రంలో 250 మంది పాల్గొంటున్నారని శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధన మేరకు ఆయా ప్రాంతాలకు సంబంధించి నియామకా పత్రాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ ఏపీసి శైలజ, డిఈఓ ప్రసాద్ బాబు ఎంఈఓ సమీదా తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో సదాశివ తదితరులు పాల్గొన్నారు.

# ధన్వంతరి జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలి

## మంత్రి సవితమ్మకు నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం వినతి

### సానుకూలంగా స్పందించిన మంత్రి సవితమ్మ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వైద్య నారాయణుడు.. నాయీ బ్రాహ్మణుల కుల దైవం ధన్వంతరి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ... అతి త్వరలో ప్రభుత్వం నుండి జీవో వచ్చే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సుబ్రమణ్యం, అ ధ్యక్షులు వెంకటరంగయ్య, కార్యదర్శి శివశం కర్, గౌరవ సలహాదారులు శివప్రసాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, కోశా ధికారి నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్టీసీ శ్రీనివాసులు, అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు దసరా కిట్లు పంపిణీ చేసిన తెదేపా శ్రేణులు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మం డల కేంద్రంలోని స్థానిక తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, వ్యాపారవేత్త మారుతి ప్రసాద్ నివా సం నందు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుం డుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలోని పాత్రికేయులకు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎమ్మెస్సార్, జిటిఎస్, పి ఎస్ ఎం దసరా కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, డైరెక్టర్ దాదు, బిఎస్ నాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప మరియు పాత్రికేయులు డ తిమ్మప్ప, శివా చారి, జగన్నాథ్, చంద్రప్ప, కింకెర సిద్దేశ్వర,మల్లికార్జున, ఉప్పరల్లి సిద్దేశ్, నడలుడం నరసింహమూర్తి, సిద్ధప్ప, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిభావంతులైన పేద ఆర్య వైశ్య విద్యార్థుల ఉన్నత చదువులకు వడ్డీ లేని రుణాలు**

**అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 10 లోపు దరఖాస్తు చేసుకోవాలి**

**జిల్లా వైశ్య ఎడ్యుకేషనల్ సొసైటీ**

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో నివసిస్తున్న ఆర్యవైశ్య పేద విద్యార్థిని, విద్యార్థులకు 2025-2026 సంవత్సరానికి శ్రీ సత్య సాయి జిల్లా, అనం తపురం జిల్లాలో నివాసం ఉంటున్న పేద ప్రతిభా వంతులైన ఆర్యవైశ్య ప్రొఫెషనల్ విద్యార్థిని, విద్యార్థులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నామని అనంతపురం జిల్లా వైశ్య ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శ్రీరా మ్ సుధాకర్, కార్య దర్శి సి చంద్రమోహన్ గుప్తా సంఘ ట్రెజరర్ ఈరింటి విశ్వేశ్వరయ్య లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేని విద్యార్థిని విద్యార్థులు తమ దరఖాస్తులను అక్టోబర్ 10వ తారీఖు లోపల అనంతపురం ఆర్యవైశ్య హాస్టల్లో ఉన్న ఆర్యవైశ్య ఎడ్యుకేషనల్ సొసైటీకి ప్రత్యక్షంగా అందించాలని తెలిపారు. దరఖాస్తులను పిడిఎఫ్ డౌన్లోడ్ చేసుకొని అన్ని వివరములు దరఖాస్తు లో పేర్కొన్న విధంగా షరతులతో పాటు పూర్తిచేసి జిల్లా వైశ్య ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో అక్టోబర్ 10వ తారీఖు లోపల అందించాలన్నారు. ఈ రుణాలను ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు మాత్రమేనని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గతంలో ఈ సొసైటీలో రుణం తీసుకొని తిరిగి చెల్లింపు చేయని విద్యార్థులకు హామీ ఇచ్చిన గ్యారెంటీ దారుల గ్యారెంటీ ఇప్పుడు అంగీకరించబడవని తెలిపారు. మరిన్ని వివరాలను తెలుసుకోవడానికి సెల్ నెం: 8309836035 కు సంప్రదించాలని వారు తెలియజేశారు.

# జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలి

## సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పై జిల్లాలో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు

## జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

బుక్కపట్నం మండల కేంద్రం లో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్









**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందించాలని సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం బుక్కపట్నం మండల కేంద్రం లోని పేరు బజార్ కూడలిలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీ లో స్లాబులు తగ్గింపు కారణంగా ప్రజలు నిత్యం ఉపయోగించే టూత్ పేస్ట్ నుండి ఏ .సి. వరకు అదేవిధంగా రైతులు వినియోగించే సాగు పరికరాల నుండి టాక్టర్ వంటి పెద్ద వస్తువుల వరకు అన్నిరకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే ఔషదాలు జీఎస్టీ నుండి మినహాయించారన్నారు. మొదటి వారం ఇంటింటికీ వెళ్లి జీఎస్టీ తగ్గింపు కారణంగా ఏ వస్తువులు ఏ మేరకు తగ్గాయి, ప్రతీ కుటుంబానికి నెలకు ఎంత మేరకు ఆదా అవుతుందనే విషయాన్నీ తెలియజేయడం జరిగిందన్నారు. రెండవ వారం వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించి వినియోగించే వస్తువులపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామని, మూడవ వారం మానవ వనరుల అభివృద్ధి, విద్య, టూరిజం తదితర వాటికి సంబంధించి అవగాహన కలిగించడం జరుగుతుందని, నాల్గవ వారం ద్విచక్ర వాహనాలు, కారులు, భారీ వాహనాలపై జీఎస్టీ తగ్గుదల అంశాలపై ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రజలు వస్తువులను కొనుగోలు చేసే సమయంలో గతంలో ధరలు, జీఎస్టీ తగ్గిన తరవాత ధరలు గురించి వ్యాపారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రతీ కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లులు పొందాలని కలెక్టర్ సూచించారు. మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ స్లాబులు తగ్గింపు ద్వారా ఏటా కొన్ని వేల రూపాయలు ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జీఎస్టీ స్లాబులు తగ్గించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. జీఎస్టీ 2. లో రైతులకు పెద్దఎత్తున లబ్ది చేకూరేలా పన్నుల స్లాబులను తగ్గించా రన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలుపుతున్నారన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ రెండు వ్యాపార దుకాణాలను సందర్శించి జిఎస్టి పై పరిశీలించారు. అంతకుముందు సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను విడుదల చేసి, సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అక్కడి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిఎస్ డబ్ల్యు ఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, ఎంపిడివో శ్రీనివాసులు, తహసీల్దార్ నరసింహులు, ఎంఈ ఓ గోపాల్ నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ జబ్బిర్ బాషా, జిఎస్టీ శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ రాజు, ఎపిడి శ్రీనివాసులు, ఏవో నటరాజ, విఆర్వోలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సేవింగ్స్ పై రైతులకు అవగాహన



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ సేవింగ్స్ పై వ్యవసాయ అధికారులు రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యవసాయ కార్యాలయం నుండి రైతులు, ట్రాక్టర్లు తో వ్యవసాయ అధికారులు వ్యవసాయ పనిముట్లపై కేంద్ర ప్రభుత్వం తగ్గించిన 12%నుండి 5% జీఎస్టీ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారులు ఆంజనేయులు మాట్లాడుతూ.. వ్యవసాయ ఉత్పత్తులు, యంత్ర పరికరాలపై ఉన్న జీఎస్టీ రాయితీలు, పొదుపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. కావున రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఆత్మ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వెంకటరమణ పల్లికి బస్సు సౌకర్యం

### మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని వెంకటరమణపల్లి గ్రామానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాలు మేరకు వెంకటరమణపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు మంత్రి సవితమ్మకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతు మా ఊరికి ఎన్నో ఏళ్లు తరబడిన మా ఊరికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బదులు పడ్డ మని గతంలో అనేక ప్రభుత్వాలు మారిన గత పాలకులు తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించలేక పోయినట్లు వారు ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి సవితమ్మ ఆదేశాలు మేరకు వెంకటరమణ పల్లికి బస్సు సౌకర్యం కల్పించడం చాల సంతోషంగా ఉందన్నారు. వెంకటరమణ పల్లికి బస్సు సౌకర్యం కల్పించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సంజీవరెడ్డి సావితమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు సోము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణి చేసిన టిడిపి నాయకులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్లు పంపిణి కార్యక్రమంలో భాగంగా స్థానిక టిడిపి నాయకులు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణి చేశారు టిడిపి నాయకులు మండల కేంద్రమైన గోరంట్ల పట్టణంలో రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాలు మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసినట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ పొగాకుల సోమశేఖర్, మాజీ ఎంపీపీ విద్యా ధరణి, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు లక్ష్మీ నాగరాజు, రామచంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు వేణుగోపాల్ రాయల్, బొబ్బిలి రామ్మోహన్, చౌడేపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

### ఘనంగా వైసీపీ యువ నాయకుడు

## నవీన్ జన్మదిన వేడుకలు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 27వ వార్డు వైసీపీ ఇంచార్జ్ అంబేద్కర్ నగర్ నవీన్ పుట్టిన రోజు సందర్భంగా ఇంచార్జ్ టిఎన్ దీపికమ్మ సీనియర్ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.విఈ సందర్భంగా వైసీపీ నాయకులు వైసిపి నాయకులు తదితరులు నవీన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానాలో ఓపి సేవలు బంద్

### బోర్డ్ పెట్టిన వైద్యాధికారులు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీసీలు నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వ వైద్యాధికారులు నోటీస్ బోర్డ్ అతికించారు. వైద్య అధికారుల సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు పిలుపు ఇవ్వడంతో బుధవారం నుంచి వైద్యాధికారులు అత్యవసర సేవల మినహాయించి ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు బోర్డ్ ఏర్పాటు చేయడంతో వైద్యం కోసం వెళ్ళిన ప్రజలు అవాక్కయ్యారు. ప్రభుత్వ దవాఖానాలు ఓపి సేవలు బంద్ అయితే పేద ప్రజల పరిస్థితి ఇబ్బందిగా మారే ప్రమాదం ఉందని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వైద్యశాఖ అధికారుల సమస్యల వెంటనే పరిష్కారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మహిశాసుర మర్దినిగా అమ్మవారు దర్శనం

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** దసరా శరన్నవరా త్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి కళ్యాణదుర్గం పట్టణంలోని కన్యకాపరమేశ్వర దేవాలయంలో శ్రీ వాసవి మాత మహిశాసుర మర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. రాత్రి ఆరు గంటల నుండి 7:30గంటల వరకు అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. పట్టణంలోని పట్టాభి రామ స్వామి దేవాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, సుంకులమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాలలో భాగంగా 10వ రోజు బుధవారం అనంతపురం అశోక్ నగర్ శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయం లో మూల విరాట్ లకు ప్రత్యేక అలం కరణ, ఉత్సవ విగ్రహం మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చినట్లు ఆలయ ప్రెసిడెంట్ అంబటి పణి రాజు, సానే వెంకట కృష్ణారెడ్డి, బయన్న గారి బద్రి తిరు వీధుల జగదీష్, భూపాలం కిషోర్, జయం ప్రకాష్, సంతోష్, పట్టు చీరల రంగ నాథ్ కమిటీ సభ్యులు తెలిపారు. నయన మనోహరంగా ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

## మహిళలను గౌరవించలేని మీకు రంగయ్యని విమర్శించే అర్హత లేదు

### ప్రభుత్వ భూమిని కబ్జా చేసి యాదవులకు అమ్మింది మీరు కాదా

### జంబగుంపుల టిడిపి నాయకులపై విరుచుకోపడ్డ వైసిపి నేతలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కనీసం మహిళలను గౌరవించలేని జంబగుంపుల తెలుగు దేశంపార్టీ నాయకులు ఎలాంటి మచ్చలేని మాజీ ఎంపీ తలారి రంగాయ్యపై విమర్శలు చేసే అర్హత మీకు లేదంటూ వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకుల పై బుధవారం తెలిపారు. మండల కేంద్రమైన కుందుర్పిలో వైసీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు స్వగృహంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వైసిపి ఎస్సీ సెల్ తాలూకా కార్యదర్శి మాజీ ఎంపిటీసీ తిప్పే స్వామి, అన్వేష్, సీనియర్ నాయకులు ఓబుల పతి, తేనగల్లు లింగప్ప, నాగరాజులు మాట్లాడుతూ జంబగుంపల గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళపై తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం నాయకుడు హనుమంతరాయుడు దురుసుగా ప్రవర్తిస్తూ ఆమెను చెయ్యి పట్టుకుని దౌర్జన్యంగా లాగివేయటాన్ని తప్పుపడుతూ తాము జిల్లా ఎస్పీ వరకు ఫిర్యాదు చేశామని, ఈ విషయంలో సోషల్ మీడియా ద్వారా యువగలంలో పలువురు తెలుగుదేశం నాయకులు వైసిపి అసత్య ప్రచారాలు నమ్మొద్దు అంటూ ప్రచారం చేయడం సరికాదు అన్నారు. మహిళలను గౌరవించలేని మీరు ఉన్నత విద్యావంతుడైనా మానాయకుడు రంగయ్యను విమర్శించే అర్హత మీకు లేదన్నారు. జంబుగుపుల గ్రామానికి చెందిన ఓటిడిపి నేత ప్రభుత్వ భూమి 25 సెంట్లు యాదవులకు అమ్మలేదా మీకు గుర్తులేదా నిజాలు కావాలంటే జంబు గుంపల్లో బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. మీ నాయకుల మెప్పు కోసం ఏది పడితే అది మాట్లాడి నీవిలువను తగ్గించుకోవద్దు. కొందరు నిన్ను రెచ్చగొట్టి లబ్ది పొందాలనుకుంటున్నారేమో ఈ పద్ధతి మార్చుకోవాలంటూ వైసిపి నాయకులు టిడిపి నాయకుడు హనుమంతరాయుడుకు హితవు పలకారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కెంచంపల్లి పాలక్షి, ఈ రాము, ముస్లిం మైనార్టీ నాయకులు అతావుల్లా, జాంబగుపల సర్పంచ్ గంగాధర, వైసీపీ మండల ఉపాధ్యక్షులు భీమప్ప తదితరులు పాల్గొన్నారు.

## పదవ రోజున శ్రీ మహిషాసురమర్ధిని అలంకరణ అమ్మవారు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని గాంధీ నగర్ వెలిసిన బుధవారం అలంకరణ శ్రీ మహిషాసురమర్ధిని చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రులు మహెూత్సవ వేడుకలు సందర్భంగా ఆలయ కమిటీ, భక్తాదులు నడుము ప్రత్యేకత పూజా కార్యక్రమంలో అర్చకులు విజయకుమార్ నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం విశేషం. అనంతరం అమ్మవారు శ్రీ పదవరోజు శ్రీ మహిషాసురమర్ధిని అలంకరణలో భక్తాదులకు దర్శనం ఇచ్చారు. భక్తాదులకు అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అన్న మల్లికార్జున, కమిటీ సభ్యులు ఎం లక్ష్మీ నరసింహులు, రంగం మోహన్ కృష్ణ, గజేంద్ర, పోలా నారాయణస్వామి, శీలా శ్రీనివాసులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలసముద్రంలో టిడిపి కార్యకర్తలకు ఆర్థిక చేయూత



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని పాలసముద్రం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు చేపల నరసింహప్ప అనారోగ్యంతో మంచన పడ్డారు అలాగే గవాసి నరసింహప్ప అనే వ్యక్తి ప్రమాదం చేత గాయపడి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న పాలసముద్రం తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి సవితమ్మ ఆదేశాలు మేరకు ఇరువురికి చెరో రూ.5000లు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించినట్లు టిడిపి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకర బ్యాంకు అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర మనోహర్, జయచంద్ర రెడ్డి, మూర్తి, గంగాధర్, సన్నీ, అంజి (ఫీల్డ్ అసిస్టెంట్), ఇర్షద్, మల్లి, సుధాకర్, పాల్గొన్నారు.

## ఆటో వాలా అందుకో కానుక....



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : వాహన మిత్ర పథకం కింద ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయంగా రాష్ట్ర ప్రభుత్వం కానుక ప్రకటించింది. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఏటా రూ.15,000 చొప్పున అందించనున్నారు. ఈ సంవత్సరానికి సంబంధించి మంజూరైన నిధులు అక్టోబర్ 4న అర్హులైన వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకం కోసం గత నెల 17 నుంచి 19వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించగా, తాడిమర్రి మండల వ్యాప్తంగా 200 దరఖాస్తులు అందాయి. వీటిలో అన్ని అర్హులుగా గుర్తించబడ్డాయని, తిరస్కరించిన దరఖాస్తులు లేవని ఎంపీడీవో వెంకట రంగా రావు వెల్లడించారు. అలాగే హోల్డ్‌లో ఉంచిన దరఖాస్తులు కూడా లేవని తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల జాబితా గ్రామ/వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచామని అధికారులు పేర్కొన్నారు. లబ్ధిదారులు సంబంధిత సచివాల యాలను సందర్శించి తమ వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

## వృద్ధుల సంరక్షణ భారం కాదు... బాధ్యత

**- జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి అర్చన**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వృద్ధుల సంరక్షణ... భారం కాదని... అందరి బాధ్యత అని జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి అర్చన పేర్కొన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను జిల్లా విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ, జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘాల సమన్వయంతో బుధవారం పామిడి మండల పరిధిలో భావసారా క్షత్రియ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి జి. అర్చన మాట్లాడుతూ మారుతున్న సమాజంలో వృద్ధులు నిరాదరణకు గురి అవుతున్నారని, పిల్లలు తమ తల్లి దండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి బాధ్యతలు విస్మరిస్తున్నారన్నారు. అలాంటి వారికి ప్రతి రెవిన్యూ డివిజనల్ లో ట్రిబ్యునల్ ఉందని ఈ యొక్క ట్రిబ్యునల్ కోర్టు ను వినియోగించుకోవాలని వృద్ధులకు సూచించారు. విభిన్న ప్రతిభా వంతుల సహాయ సంస్థ ద్వారా కూడా వృద్ధులకు వీల్ చైర్లు, చెవిటి మిషన్లు, చేతి కర్రలు కూడా అందిస్తున్నామని, అలింకో వారి ద్వారా కూడా వృద్ధులకు సహాయ పరికరాలు కూడా అందిస్తున్నామని తెలిపారు. గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజనల్ స్థాయి లో ట్రిబ్యునల్ ను చట్టం ప్రకారం అమలు చేస్తున్నామని, ఎవరైనా వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవింద రాజులు వృద్ధులు బాగోగులు పిల్లలు చూడాలని చెప్పారు. సీనియర్ అడ్వొకేట్ నల్లప్ప చట్టంలోని అంశాలపై అవగాహన చేశారు. అనంతరం వృద్ధులకు చేతి కర్రలు, సీనియర్ సిటిజన్ సంఘము ద్వారా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.






## మహిషాసుర మర్దిని దేవిరూపంలో
# దర్శనమిచ్చిన అమ్మవారు

**చండీ హోమంలో పాల్గొన్న అర్బన్ బ్యాంక్ చైర్మన్ దంపతులు**

**అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్,**

**ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టం వెంకటేశ్**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జేవిఎల్ మురళీధర్ నేతృత్వంలో.. పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 10వ రోజు బుధవారం అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. మహిషాసుర మర్దిని దేవిరూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే చండీ హోమంలో నిర్వహించారు. హోమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేవిఎల్ మురళీధర్ దంపతులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టం వెంకటేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవీ నవరాత్రుల్లో భాగంగా రాష్ట్రంలోని ఏ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చేయని విధంగా వినూత్నంగా పాలకవర్గం, సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. బ్యాంక్ అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా తెలుగు వారి సంస్కృతిని పండుగలను భవిష్యత్ తరాలకు అందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్కృతిని కాపాడిన వారవుతున్నారన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ విజయభాస్కర్, బ్రాంచ్ మేనేజర్లు, వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డే సుబ్రహ్మణ్యం, అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు సుంకర రమేష్, గోల్డ్ బాషా, పి.కృష్ణకుమార్, వడ్డే వేంకటాద్రి, చింతా భాస్కర్, రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాయదుర్గం గౌరవం, ప్రతిష్టను పెంచండి

**నూతన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే కాలవ సూచన**

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ప్రాంత ప్రతిష్ట మరియు గౌరవాన్ని మరింత పెంచేలా నూతన ఉపాధ్యాయులు తమ విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. పట్టణంలోని శ్రీ హటకేశ్వర కళ్యాణ మండపంలో బుధవారం 2025 డీఎస్సీ లో ఉద్యోగాలు సాధించిన నూతన ఉపాధ్యాయుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. అత్యంత వెనుక బడిన రాయదుర్గం ప్రాంతం నుండి 54 మంది ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు. నూతన ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. డీఎస్సీ అభ్యర్థుల కు రాయదుర్గం పట్టణంలో 100 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. డీఎస్సీలో ఎంపిక కాని వారు నిరుత్సాహ పడవద్దని, ఇంకా నియోజకవర్గ వ్యాప్తంగా 316 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వచ్చే డీఎస్సీలో మొత్తం ఖాళీలను భర్తీ చేసే విషయమై విద్యాశాఖ మంత్రి తో పాటు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులను కోరనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన నూతన ఉపాధ్యాయులను శాలువా కప్పి, మెమెంటోలు అందజేశారు. తదనంతరం గ్రూపుఫోటో తీయించుకున్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మెన్ యు. హనుమంత రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు పసుపులేటి రాజు, గాజుల వెంకటేశులు, టంకశాల హనుమంతు, పురుషోత్తం, బండి చిన్న, లోకేష్, సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దసరా ఉత్సవాలలో భాగంగా 10వ రోజు బుధవారం అనంతపురం అశోక్ నగర్ శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మూల విరాట్ లకు ప్రత్యేక అలంకరణ, ఉత్సవ విగ్రహం మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చినట్లు ఆలయ ప్రెసిడెంట్ అంబటి పణి రాజు, సానే వెంకట కృష్ణారెడ్డి, బయన్న గారి బద్రి తిరువీధుల జగదీష్, భూపాలం కిషోర్, జయం ప్రకాష్, సంతోష్, పట్టు చీరల రంగనాథ్ కమిటీ సభ్యులు తెలిపారు. నయన మనోహరంగా ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

## తాడిపత్రి ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు ..

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి**





తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి శాసనసభ్యులు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో బుధవారం మాట్లాడుతూ విజయదశమి పండుగ రోజు నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి తాడిపత్రి నియోజకవర్గంలో మున్సిపాలిటీకి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు తమ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## జీఎస్టీ పై ఇంటింటా అవగాహన..

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్**

డబల్ ఇంజన్ ప్రభుత్వం జీఎస్టీ 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుస్తోందని సచివాలయ ఉద్యోగులు పేర్కొన్నారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు తాజాగా సవరించిన జీఎస్టీ ద్వారా కలిగే లబ్ధిని వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను అనంతపురం రైతు బజార్ వద్దనున్న సచివాలయ ఉద్యోగులు బుధవారం ఆదిమూర్తి నగర్ లో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు.

### సూపర్ జీఎస్టీ భారీ తగ్గింపుతో

# సూపర్ సేవింగ్స్

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

### పట్టణము నందు ప్రధాన మార్గంలో ర్యాలీ

## తగ్గిన జీఎస్టీపై అవగాహన

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి తదితరులు కలిసి డబుల్ ఇంజన్ సర్కార్ దసరా కానుక గా దేశ ప్రజలకు సూపర్ జీఎస్టీ భారీ తగ్గింపుతో సూపర్ సేవింగ్స్తో పట్టణము నందు ప్రధాన మార్గంలో ర్యాలీ చేస్తూ తగ్గిన జీఎస్టీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షాపు షాపుకు తిరిగి తిరిగి తగ్గిన జిఎస్టి వల్ల దుకాణదారులకు వినయోగ దారులకు కలిగిన ప్రయోజనాలను వివరించి, వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మేదరగేరి నందు ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. ఆ తర్వాత నామాలు సెట్ ఫంక్షన్ హాల్ నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గంలో వ్యాప్తంగా ఎంతోమంది



అనారోగ్యం కారణంగా హాస్పటల్ నందు చూపించుకొని తమకు కష్టం వచ్చిందని చెప్పి వినతిపత్రం సమర్పించిన కారణంగా దాదాపు 24 లక్షల 65 వేల వందల డెబ్బై రెండు రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు గుణశేఖర్, రామన్న చౌదరి, మార్కెట్ డైరెక్టర్ కేసీ హరి, పత్తి హిమబిందు, సెక్రెటరీ ఫజిల్లా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండారు ఆనంద్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి, కౌన్సిలర్ నాగరత్న, తలారి మస్తానప్ప, కౌన్సిలర్లు అరుణ, మెహర్ నిషా, రవీంద్ర కుమార్, వై సుధాకర్, మునయ్య, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు టిడిపి ఇన్చార్జిలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని నాయ నకోట, నాయనకోట తాండ, వీరప్ప గారి పల్లిలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛ న్ పండుగ లాగా లబ్ధి దారులకు అధికారులు టిడిపి నాయకులు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యా లయం మంగళగిరి నుంచి బూత్ కన్వీనర్ కు ఫోన్ రాగా. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ తెలుగుదేశం నాయకులు ఇడగొట్ట ఆంజనేయులు, మల్లెల ఆంజ నేయులు, దేరంగుల చంద్ర, చెన్నకేశవులు, కేశవ, సచివాలయ సిబ్బంది మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలోని 31 వార్డు నందు తెలుగు దేశం పార్టీ నాయకుడు అహ్మద్ అలీ సచివాలయ ఉద్యోగులు దగ్గరికి ఎన్టీఆర్ సామా జిక భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే కందికుంట ఆదేశాల మేరకు వార్డు పరిధిలో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి బుధవారం ఉదయం పంపిణీ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు ప్రతినెల 1వ తేదీనే పింఛన్లను పంపిణీ చేయడం జరుగు తోందని, లబ్ధిదారుల సైతం సంతోషం వ్యక్తం చేయడం జరుగుతుందని ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



## రెవిన్యూ కార్యాలయంలో ఆయుధ పూజ నిర్వహించిన తహసిల్దార్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు దసరా పండుగ సందర్భంగా బుధవారం తహసిల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. పూజ అనంతరం ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా తహసిల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ దసరా పండగ లో భాగంగా ఆయుధ పూజకు ఎంతో చరిత్ర ఉందని తెలిపారు. పాండవులు అరణ్యవాసం పోతూ తమ విల్లు తదితర ఆయుధాలను సెమి అనగా జమ్మి చెట్టుపై భద్రపరిచి వెళ్లారని తెలిపారు. తిరిగి వచ్చి ఆయుధ పూజ నిర్వహించి తమ ఆయుధాలను చేపట్టి యుద్ధంలో విజయం పొందారని చరిత్ర చెబుతుందన్నారు. మనము ఏ పని అయితే నిర్వహిస్తున్నాము ఆ పనికి సంబంధించిన ఏ పనిముట్టైనా మనకి ఆయుధాలతో సమానము అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విశ్వనాథ్, వీఆర్వో పవన్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా విజయదశమి ఉత్సవాలు

### కార్యనిర్వాహకులు మాజీ కౌన్సిలర్ కేతా గోపాల్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల రెండవ తేదీ గురువారం సాయంత్రం ఐదున్నర గంటలకు విజయదశమి ఉత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు, మాజీ కౌన్సిలర్, సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు కేతా గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు బిజెపి నాయకులతో విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పండుగలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు పునర్ వైభవం కోసం నిర్వహించడం జరుగుతూ ఉన్నది అని, విజయదశమి చెడుపై, మంచి, విజయం సాధించిన సందర్భంగా, ప్రజలందరూ సంతోషంగా ఆనందంగా విజయదశమి పండుగను ఉత్సవం లాగా చేసుకుని ఈ యొక్క సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరు కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ విభాగ్ కార్యదర్శి పులిచెర్ల వేణుగోపాల్, ఎస్ ఎస్ వి పట్టణ అధ్యక్షులు పులిచెర్ల శ్రీనివాసులు, విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షులు పోలిశెట్టి వెంగముని, ఏపీ యుఎస్ అన్నం అరవింద్, బండ్లపల్లి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరప్ప చిత్రపటానికి ఘన నివాళులర్పించిన బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం మొట్టమొదటి శాసనసభ్యులు కీర్తిశేషులు దొండప్ప కదిరప్ప కుటుంబ సభ్యులైన వారి మనవడు ఇందివర్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో దొండప్ప కదిరప్ప వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు కదిరప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు ఆయన సేవలను కొనియాడారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, బ్రిటిష్ అరాచకాలను ఎదుర్కొని అనేక పోరాటాలలో పాల్గొన్నారని దొండప్ప కదిరెప్ప వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ హిందూపురంలో ఆయన విగ్రహాన్నీ ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన కుటుంబ సభ్యులైన ఇందు వరనన్ మరియు ఎమ్మార్పీఎస్ బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, చందు, ఆనంద్, హరి, ఎల్లోటి రామాంజి, చందు, గంగాధర్ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు, సభ్యులు, బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలోనీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాల యంలో, శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో, ఊరి మారెమ్మ ఆలయంలో, శ్రీ కొల్హాపూరి ఆలయంలో, బెలుగుప్ప తాండలోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో పూజలు అందుకున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా బుధవారం అమ్మ వారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి హోమాలు అనంత రం అమ్మవారికి శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణతో భక్తులకు దర్శన భాగ్య ం కల్పించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు, శ్రీ మంజునాథ స్వామి, వాసవి దేవాలయంలో అమ్మవారికి మహిళా భక్తులు ప్రత్యేక పూజలు, పారాయణం చదివి వినిపించారు. గురువారం జరుగు విజయదశమి పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం ఉంటాయని పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కలు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

## కన్నుల పండుగగా దేవీ నవరాత్రి వేడుకలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి వేడుకలు కుందుర్పి మండలంలో ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మండల కేంద్రంలో గ్రామ ప్రజలు కొంగుబంగారంగా కొలిచే గ్రామదేవత కుందుర్పమ్మ దేవాలయంలోనూ మరియు కన్యకాపరమేశ్వరి దేవాలయంలోనూ దేవత ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో చూడ ముచ్చటగా ఏర్పాటుచేసిన దేవత మూర్తులు భక్తులను ఎంతగానో ఆకర్షించాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి గునుపూటి గోవిందరాజులు, వసంతమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృత అభిషేకం, కుంకుమార్చన, ప్రాకారోత్సవం లాంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో భక్తులు పాల్గొని దేవి ఆశీస్సులు పొందారు.

## ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలను తహసిల్దార్ అనిల్ కుమార్ బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ డాక్టర్ అభిలాష్ సింగనమల నుంచి బెలుగుప్పకు నియమించగా డాక్టర్ కూడా విధులకు హాజరు కాలేదని, అంతేకాక ప్రభుత్వ వైద్యశాలలో 18 మంది విధులు నిర్వర్తించాల్సి ఉండగా 9మంది మాత్రమే విధులు హాజరయ్యారని, మిగిలినవారు ఏఏ క్యాంప్ లో ఉన్నారనే విషయం మీద కలెక్టర్ కు నివేదకులు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ లు గురుబ్రహ్మా, మధుసూదన్ రావు, ఆర్ఐ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దకోట్ల గ్రామంలో రీ-సర్వే: తహశీల్దార్ బాస్కర్ రెడ్డి

తాడిమర్రి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రాజెక్టు మూడవ విడతలో భాగంగా, తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామంలో తేదీ 03-10-2025 నుండి గ్రౌండ్ ట్రుతింగ్ (భూముల పరిశీలన, స్థల స్థితి నిర్ధారణ) పనులు ప్రారంభమవుతున్నట్లు తహశీల్దార్ భాస్కర్ రెడ్డి తెలియజేసారు .ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు, గ్రామంలోని రైతులు, భూమి యజమానులు తమ భూముల సంబంధిత పత్రాలు, ఆధారాలు సిద్ధంగా ఉంచి, రీసర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.ఈ రీసర్వే ద్వారా భూముల ఖచ్చితమైన వివరాలు నమోదు చేయబడతాయి. భవిష్యత్‌లో అనేక భూ సమస్యలు నివారణకు ఇది ఉపయోగపడుతుంది అని తెలిపారు.





## కార్మికుల శ్రమతోనే రాష్ట్రంలో తాడిపత్రికి దక్కిన గౌరవం

### ప్రపంచ పటంలో గుర్తింపు కోసం నా శక్తి వంచనమేరకు కృషి చేస్తా.... - మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, మేజర్ న్యూస్: కార్మికుల శ్రమ తోనే రాష్ట్రంలో తాడిపత్రికి దక్కిన గౌరవం మున్సిపల్ కార్మికుల శ్రమతోనే రాష్ట్రంలో తాడిపత్రి మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కిందని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జేసి తన సంతోషాన్ని పంచుకుంటూ మునిసిపల్ అధికారులకు, కార్మికులకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో విందు ఏర్పాటు చేశారు.ఆయన స్వయాన మున్సిపల్ కార్మికులకు, అధికారులకు భోజనం వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అటు మున్సిపల్ కార్మికులు, ఇటు మునిసిపల్ అధికారులు సూర్యుడు ఉదయించడమే ఆలస్యం అంటూ విధుల్లో రక్షక భటుల్లా పాల్గొంటూ పట్టణాన్ని పరిరక్షించే దిశగా వారి కృషి ఎనలేనిదని కొనియాడారు. వారి కష్టం నేడు రాష్ట్రంలోనే తాడిపత్రి మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలవడం పట్టణ ప్రజలకు అంకితం అన్నారు. రాష్ట్ర చిత్రపటంలో ఇది ప్రారంభం మాత్రమే అని రాబోయే రోజుల్లో ప్రపంచ పటంలో గుర్తింపు కోసం నా శక్తి వంచన మేరకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సహకారంతో ప్రతి ఒక్కరు గట్టిగా శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్మికులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దినిగా అమ్మవారు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలోని కోటలో వెలిసిన శ్రీ కన్యకాపరమేశ్వరీ నేసేపేటలో వెలిసిన శ్రీ చౌడేశ్వరీ, హటకేశ్వర స్వామి దేవాలయంలో వెలిసిన పార్వతి దేవి, శాంతినగర్ లోని బన్ని మహంకాళి దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 10వ రోజు బుధవారం మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. ఆయా దేవాలయాల్లోని అర్చకులు ప్రాతఃకాలాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన గావించి, మహిషాసురమర్దినిగా అలంకరించారు. ఈ సందర్భంగా పురప్రజలు ఆయా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ సొమ్ము అందుతుంది

### - పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ సొమ్ము అందుతుందని, ఏ ఒక్కరు ఆందోళన వద్దని పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పదవ డివిజన్ లోని 15వ సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి పోతుల లక్ష్మీనరసింహులు హాజరై ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు. నరసింహులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు దసరా కానుకగా జీఎస్టీ భారం తగ్గింపుతో నిత్యవసర వస్తువుల ధరలు నేలకు రావడం జరిగిందని తద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరముకు రూ. 20వేలు మిగులు చేకూరిందన్నారు. పేదలకు మంచి చేస్తున్న ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ అనునిత్యం ప్రజల అభివృద్ధి పై దృష్టి పెట్టి పాలన కొనసాగిస్తుండడం గర్వకారణమని ఆయన అన్నారు.

## వైభవంగా మహర్నవమి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హిందూపురం పట్టణంలో వెలసిన అమ్మవారి దేవాలయాల్లో బుధవారం మహర్నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జల దుర్గాదేవి దేవాలయం,ఎల్లమ్మ దేవాలయం, రేణుక ఎల్లమ్మ దేవాలయం చౌడేశ్వరి దేవాలయం,కన్యకా పరమేశ్వరి దేవాలయం, గాయత్రి దేవాలయం, కొల్లాపురమ్మ దేవాలయం తదితర అమ్మవారి దేవాలయాల్లో శరన్నవరాత్రి పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.బుధవారం మహర్నవమి సందర్భంగా అశేష జన సందోహం నడుమ వేదమంత్రాలతో మూలవిరాట్ అమ్మవారి విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం రోజులుగా శాంతియుతంగా వివిధ రూపాలలో దర్శనమిచ్చిన అమ్మవారు బుధవారం మహర్నవమి సందర్భంగా మూల విరాట్ విగ్రహాలు మహిషాసుర మర్దన రూపములో కొలవై ఉండేవిధంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని అమ్మవార్లకు పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు.

## మండల ప్రజలకు దసరా దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన తెదేపా పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ఉన్న రైతన్నలకు, మండలాధికారులకు తెదేపా కార్యకర్తలకు, నాయకులకు ప్రతి ఒక్కరికి విజయదశమి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన తెదేపా పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి తెలియజేశారు... అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఈ విజయదశమి వెలుగు నింపాలని మండల ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం లో ప్రజా సంక్షేమం,రాష్ట్రాభివృద్ధి.

### - పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు., మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



మడకశిర, మేజర్ న్యూస్': కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిర పట్టణంలో బుధవారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. పెన్షనర్ల ఇళ్లకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి పెన్షన్లను అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని పెన్షనర్లకు ఆయన వివరించారు.. పెన్షన్ల పంపిణీ సందర్భంగా మడకశిర పట్టణ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మన ఊరు మన ఆట మన పండుగ

### పల్లె ఉమా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుల పాఠశాలలో బుధవారం అట్టహాసంగా కబడ్డీ పోటీలను ప్రారంభించారు పల్లె ఉమా సేవలకు గుర్తుగా ఈ కబడ్డీ పోటీలను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మొదటి కుతతో కబడ్డీ పోటీలను ఎంతో హట్టహాసంగా ప్రారంభించాడు ఏడుపదుల వయసులో యువ ఉత్సాహంతో కబడ్డీ లో దూకుడు ప్రదర్శించే యువతను ఒకింత ఆశ్చర్యానికి గురి చేశాను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యంలో తాను ఆడిన క్రీడలను యువతతో నెమరువేసుకున్నారు యువత క్రీడల్లో పోటీ పడడంతో దేహ దారుడ్యంగా క్రమశిక్షణతో పాటు ఆరోగ్యం సమకూరుతుందని అయితే క్రీడాకారులు రాగద్వేషాలకు లోను కాకుండా క్రీడా స్ఫూర్తితో పోటీ పడాలని సూచించారు రెండు రోజులపాటు జరిగే పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 18 టీములు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మరియు కూటమి నాయకులు క్రీడాకారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఖాద్రి లక్ష్మీ నరసిం హస్వామి దర్శించు కున్న సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని బుధవారం రాత్రి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించు కోవడం జరిగింది. ఆలయ అర్చకులు, ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్కు ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్గా శ్యాం ప్రసాద్ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా రావడం జరిగింది. ఆపై స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమం లో కలెక్టర్ కుటుంబ సభ్యులు పాల్గొనగా.. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు, శేష వస్త్రంతో సన్మానించి ఆపై స్వామివారి చిత్ర పటాన్ని బహుకరిం చారు. ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో సైతం కలెక్టర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ, తాసిల్దార్ మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు వస్త్రాల పంపిణి కార్యక్రమం.

### 3 వ వార్డ్ కౌన్సిలర్ సురంగాల లక్ష్మయ్య

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 57 మంది కార్మికులకు బుధవారం ఉగాది పండుగ సందర్భంగా మూడవ వార్డ్ కౌన్సిలర్ తన నివాసం వద్ద పురుష కార్మికులకు వస్త్రాలను, మహిళ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు.

## మెగా డీఎస్సీలో ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం.

### - మడకశిర యుటిఎఫ్.





మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని నాల్గవ వార్డు లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలో నియోజకవర్గానికి చెందిన 35 మంది ఉపాధ్యాయులకు మడకశిర యుటిఎఫ్ ఆధ్వర్యంలో గుండుమల చంద్రప్ప వారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు కే. భూతన్న, కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతూ, యూటీఫ్ భావజాలమైన అధ్యయనం ,అధ్యాపనం, సామాజిక స్పృహతో, హక్కులు- బాధ్యతలు రెండు నేత్రాలుగా భావించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకొంటూ, పేద విద్యార్థుల జీవితాల్లో విద్యా కుసుమాలను వికసింప చేస్తామని ప్రతిజ్ఞ పూనాలన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర గుడిబండ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాలింగప్ప, జోగప్ప, మూడ్లగిరి యప్ప, కదురన్న, గిరిజమ్మ, యుటిఎఫ్ నాయకులు. నరసింహమూర్తి, నంజప్ప, రామకృష్ణ, ప్రభాకర్ పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ చేసిన కౌన్సిలర్స్

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణం లో టిడిపి కౌన్సిలర్స్ బుధవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులతో కలిసి 30 వార్డు భగత్ సింగ్ నగర్ లో కొత్తపల్లి మల్లికార్జున,33 వార్డ్ నందలపాడు లో విజయ్ కుమార్, 21 వ వార్డు టైలర్స్ కాలనీలో హుస్సేన్ భాష కౌన్సిలర్లు ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, మున్సిపల్ అధికారులు,టిడిపి నాయకులు, పాల్గొన్నారు.







# సమాజంలో ప్రతి పేదా ఆనందంగా జీవించాలి.

### బికలుగోడు పించన్ల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ.

గుమ్మగట్ట, మేజర్ న్యూస్: చంద్రబాబు నాయకత్వంలోనీ కూటమి ప్రభుత్వం సూర్యోదయం నుండే పేదల ఇంటి ముంగిటకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తుంటే ఎంతో గర్వకారణంగా ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆనందం వ్యక్తపరిచారు. గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామంలో బుధవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించనంత పెన్షన్ సొమ్ము చంద్రబాబు నాయకత్వంలో మన రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుండటం గర్వించదగ్గ అంశమన్నారు. ప్రతినెల దాదాపు 63.50 లక్షల మందికి సుమారు రూ.2745 కోట్లు పెన్షన్ రూపంలో పేదలకు అందించడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ 16 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా రూ.48 వేల కోట్లు పెన్షన్ సొమ్ము పంపిణీ చేసినట్లు తెలియజేశారు. పింఛన్ పొందుతున్న భర్త మరణిస్తే అతని భార్యకు వెంటనే పెన్షన్ అందిస్తామన్నారు. కలుగోడు గ్రామంలో ఇటీవల ఇద్దరు మహిళలకు వితంతు పెన్షన్ అందిస్తున్నట్లు వెల్లడించారు. వైకాపా పాలనలో జగన్మోహన్ రెడ్డి రూ.10 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి వెళ్లినప్పటికీ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక పెన్షన్లు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం వల్లే అది సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. సమాజంలో, కుటుంబంలో వృద్ధులు ఆనందంగా, గౌరవంగా జీవించాలన్న ఈ ప్రక్రియ నిర్విరామంగా కొనసాగాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు చల్లగా ఉండాలని ప్రతి పేద కుటుంబం ఆ భగవంతుని ప్రార్థించాలని కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ గిరిమల్లప్ప, కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ దానవేంద్ర,కెపి దొడ్డి నాగరాజు, కలుగోడు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో రజక్ వలి, ఎంపీడీఓ జయరాములు, ఏపీఎం నారాయణస్వామి, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంఛార్జి కాలువ సన్నన్న,మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ దానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు, బిటిపి ఛైర్మన్ కాలువ రాజు,వీరపురం సర్పంచ్ నాగరాజు,బెలోడు సంజీవ శ్రీరాములు, ముత్తయ్య,ఎస్సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నకృష్ణ బెస్త మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి అంజి, బెస్త సురేష్,పై దొడ్డి రాజు,బిటిపి కుమర్ స్వామి, రాజు,సత్యనారాయణ, కెపి కుంట రాముడు, కలుగోడు గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంత తోపువైతే.. ఐదేళ్లలో ఇళ్లు ఎందుకు కట్టలేదు

### మీ బెదిరింపులకు, మీ బుక్కులకు భయపడే వారు ఎవరూ లేరు

### ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత కౌంటర్

### రామగిరి మండలంలో పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్న ఎమ్మెల్యే



రాప్తాడు, మేజర్ న్యూస్: పేదలకు ఇళ్లు నిర్మిస్తామని కోట్ల రూపాయలు అవినీతి చేసిందే కాకుండా.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడంటూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు అంత తోపువే అయితే ఐదేళ్లలో ఎందుకు ఇళ్లు నిర్మించలేదని ప్రశ్నించారు. రామగిరి మండలం పేరూరు పంచాయతీ దుబ్బార్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. అలాగే పాత రేషన్ కార్డుల స్థానంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పింఛన్లు ఇంటింటికి వచ్చి ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 7గంటలకే ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ప్రజలు సంతోషంగా చెబుతున్నారన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఇది జరుగుతోందన్నారు. ఇంకా అర్హత ఉన్న వారికి పింఛన్లు అందిస్తామన్నారు. భర్త చనిపోయిన వారికి కుటుంబంలో పింఛన్ తీసుకుంటున్న వారు చనిపోతే.. అర్హత ఉండి కూడా ఇంకా కొందరికి అందడం లేదన్నారు. ఇలాంటి వాటిపై త్వరలోనే సర్వే చేసి అర్హులకు ఇస్తామన్నారు. గతంలో రేషన్ కార్డుల మీద జగన్ రెడ్డి ఫోటోలు వేసుకుని పబ్లిసిటీ చేసుకున్నారని.. కానీ అలాంటివి ఏమీ లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులు మహిళల పేరుతో ఇస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని.. తల్లికి వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై తీవ్రంగా స్పందించారు. రాక్రీట్ సంస్థ పేరుతో గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీ వందల కోట్లలో ఉందన్నారు. దీనిపై ఇప్పటికే అధికారులు కూడా నివేదికలు ఇచ్చారన్నారు. త్వరలోనే వీటిపై చర్యలు కూడా ఉంటాయన్నారు. ఐదేళ్ల పాటు పేదల సొమ్మును దోపిడీ చేసిందే కాక.. ఇప్పుడు మళ్లీ తగుదునమ్మా అంటూ ఇళ్లు కడుతానంటున్నారన్నారు. దీనికి తోడు నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తల్ని, నాయకుల్ని రెచ్చగొట్టి పోతున్నారన్నారు. మీ డిజిటల్ బుక్కులకు, బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మితే అమాయక కార్యకర్తలు, నాయకులు కూడా కేసుల్లో ఇరుక్కుని ఇబ్బందులు పడుతారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని 33వ వార్డు లో ఎన్టీఆ ర్ భరోసా సామాజిక పింఛన్ల బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్వయంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెల ఒకటవ తేదీని మీకు పింఛన్ వస్తుందా? లేదా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ?అంటూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లబ్ధిదారులు అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ప్రభుత్వ అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా? లేదా? అని ఎమ్మెల్యే ఆరా తీయడం జరిగింది. ఆయా కుటుంబాల వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ తమకు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాలు అందాయని, ఉచిత బస్సు ప్రయాణం సైతం సద్వినియోగం చేసుకుంటున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తో సంతోషంగా ప్రజలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కె ఎస్ దిల్షాదున్నిసా, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, వైస్ చైర్మన్ సేగు సుధారాణి, వార్డు కౌన్సిలర్ పాశం వెంకటరమణనాయుడు, మాజీ కౌన్సిలర్ మునిరత్నం, తెలుగు దేశం పార్టీ నాయకులు కె ఎస్ బహావుద్దీన్, పట్టణ కార్యదర్శి బాబయ్య, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అంజి, శ్రీనివాసులు, చంద్రశేఖర్, బాబా సాహెబ్, బాషా, సచివాలయ ఉద్యోగులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.